


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :97 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు గురువారం 12 డిసెంబర్ 2024 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 97 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE THU 12 DECEMBER 2024 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

# అదే మనకు శ్రీరామ రక్ష

- జిల్లా కలెక్టర్లతో ఏపీ ప్రభుత్వ సమావేశం
- హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- కలెక్టర్లకు దిశానిర్దేశం
- హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ చేయాలన్న చంద్రబాబు



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు జిల్లా కలెక్టర్లతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో మంత్రులు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్లు, కార్యదర్శులు, మీడియా ప్రతినిధులకు నమస్కారాలు అంటూ ప్రసంగం ప్రారంభించారు.ప్రభుత్వ విజన్ ను ఎప్పటికప్పుడు తెలియజేయడం, ఇప్పటివరకు చేసిన పనులను సమీక్షించుకోవడానికి ఈ కలెక్టర్ల సమావేశాలు ఉపయోగపడుతుంటాయని వెల్లడించారు.

"పెద్దగా సమస్యలు లేని రాష్ట్రంలో పాలన ఏమంత కష్టంగా ఉండదు. కానీ, రాష్ట్రంలో ఒక విధ్వంసం జరిగిన తర్వాత, దాన్ని పునర్ నిర్మాణం చేసేటప్పుడు అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఈ దిశగా రెండోసారి కలెక్టర్లతో సమావేశమై సమీక్షించుకుంటున్నాం.

పవన్ కల్యాణ్ గారు చెప్పినట్టు... ఇటీవల ఎన్నికలకు ముందు మేం అందరం ఒక్కొక్కరం ఒక్కో అనుభవాన్ని ఎదుర్కొన్నాం. దేశంలో ఎవరైనా అతిక్రమించి వ్యహరిస్తే వారిని ప్రజాస్వామ్యమే సరిదిద్దుతుంది. అది భారత రాజ్యాంగం గొప్పదనం. భారత రాజ్యాంగం అందరికీ సమానమే. కోటీశ్వరులకు ఎక్కువ ఓట్లు, సామాన్యులకు ఒక ఓటు... ఉండదు. దేశంలో అందరికీ ఒకటే ఓటు ఉంటుంది. ఆ ఓటే ఈ రోజు దేశాన్ని కాపాడుతోంది.

కొన్ని దేశాల్లో పరిస్థితులు చూశాం. ఎప్పుడైతే ప్రజాస్వామ్యంలో దిద్దుబాట్లు జరగవో, నియంతలు పుట్టుకొస్తారు. ఆ నియంతలను సాగనంపడానికి విప్లవాలు కూడా వస్తుంటాయి. ఇటీవలే సిరియాలో చూశాం... అంతకుముందు బంగ్లాదేశ్ లో చూశాం. ప్రజల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నప్పుడు అలాంటి పరిస్థితులు వస్తాయి. కానీ భారతదేశంలో మాత్రం తరచుగా ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టి... ప్రజాస్వామ్యమే శ్రీరామ రక్షగా నిలుస్తోంది.

మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల నుంచి ఎలా సమస్యలను పరిష్కరించేందుకు శ్రమిస్తున్నామో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. ఇటీవలే ఐటీ మినిస్టర్ (లోకేశ్) అమెరికా వెళ్లారు. గూగుల్ కంపెనీ విశాఖ రావడానికి కృషి చేశారు. అలుపెరగకుండా శ్రమిస్తే ఫలితం వస్తుందనడానికి ఇదొక ఉదాహరణ. పాజిటివ్ గా పాటుపడితే ఫలితాలు కూడా పాజిటివ్ గానే ఉంటాయి. నేను ఒకప్పుడు ఐటీ గురించి మాట్లాడాను. ఆ తర్వాత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడాను. ఇప్పుడు డీప్ టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నాను. గూగుల్ తో ఒప్పందం చేసుకున్నది దాని గురించే. విశాఖలో భారీ టెక్ సెంటర్ ఏర్పాటు కానుంది. గూగుల్ వంటి దిగ్గజం విశాఖకు వస్తే వ్యూహాత్మకంగా అదొక గేమ్ చేంజర్ అవుతుంది. ఇక్కడ డేటా సెంటర్ ఏర్పాటు చేసి, ఏఐ, మెషీన్ లెర్నింగ్, డీప్ టెక్ సేవలను అందించగలిగితే.. దాన్ని సీ కేబుల్ తో మిగతా ప్రపంచానికి అనుసంధానం చేయగలిగితే... ఇది గ్లోబల్ సర్వీస్ హబ్ గా తయారవుతుంది.

వివరాలు 2లో..

## అందరూ వాళ్ల మనుషులే... మరి బియ్యం ఎలా వస్తున్నాయి?



- ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో జగన్ సమావేశం
- కాకినాడ పోర్టు-బియ్యం అంశంపై వ్యాఖ్యలు
- పయ్యావుల వియ్యంకుడు బియ్యం ఎగుమతిలో నెంబర్ అని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**కాకినాడ పోర్ట్ నుంచి రేషన్ బియ్యం స్మగ్లింగ్ జరుగుతోందని, దీనికి మూలాలు వైసీపీ ప్రభుత్వ హయాంలోనే మొదలయ్యాయని కూటమి నేతలు ఆరోపిస్తుండడం తెలిసిందే. దీనిపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం వాళ్లదే, మంత్రులు వాళ్లే, అధికారులు వాళ్ల మనుషులే, వాళ్లే చెక్

వివరాలు 2లో..

## హెడ్ మాస్టర్‌లా వ్యవహరిస్తున్నారు.. సభలో అతిపెద్ద డిస్టబెన్స్ చైర్మనే



**పెన్ పవర్ డెస్క్:** రాజ్య సభలో అతిపెద్ద డిస్టబెన్స్ చైర్మన్ జగదీప్ ధన్కడేన ని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శించారు. రాజ్య సభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకురావడానికి గల కారణాలను

వివరాలు 2లో..

## చంద్రబాబు కాబట్టి సరిపోయింది!

- జిల్లా కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమావేశం
- హాజరైన ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్
- చంద్రబాబుకు అప్పులు వారసత్వంగా వచ్చాయని వెల్లడి
- గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసిందని ఆరోపణ



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ప్రభుత్వం జిల్లా కలెక్టర్లతో కీలక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావే శంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రసంగిస్తూ... ప్రజల ఆశలు, ఆకాంక్షలకు

వివరాలు 2లో..

## సీసీటీవీ ఫుటేజి మాయం... మోహన్ బాబు మేనేజర్ కిరణ్ అరెస్ట్



- మోహన్ బాబు కుటుంబ వివాదంలో కీలకంగా మారిన సీసీటీవీ ఫుటేజి
- సీసీటీవీ ఫుటేజి మాయం కావడంపై పోలీసుల విచారణ
- ఘర్షణలో కీలకంగా ఉన్న వ్యక్తులను గుర్తించే పనిలో పోలీసులు

**పెన్ పవర్ డెస్క్:**మంచు మనోజ్ పై దాడి కేసులో మోహన్ బాబు మేనేజర్( ప్రధాన అనుచరుడు) కిరణ్ కుమార్ ను పహాడీషరీఫ్ పోలీసులు అరెస్ట్ చేశారు. తనపై దాడి చేసి

వివరాలు 2లో..

## మంత్రి లోకేశ్ ను మెచ్చుకున్న ఏపీ సీఎం చంద్రబాబు

- లోకేశ్ కృషి వల్లే గూగుల్ తో ఒప్పందం కుదిరిందని వెల్లడి
- సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ప్రసంగం
- సంక్షోభంలోనూ అవకాశాలు వెతికి పట్టుకోవాలని కలెక్టర్లకు సూచన



**పెన్ పవర్ డెస్క్:**ప్రయత్నాలు మొదలు పెట్టిన వెంటనే ఫలితా లు రావని, నిరంతర ప్రయత్నాలతోనే

వివరాలు 2లో..

## అంబటి రాంబాబు సోదరుడికి షాక్.. షోకాజ్ నోటీసు జారీ చేసిన ప్రభుత్వం

- గుంటూరులోని పట్టాభిపురంలో గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్న అంబటి మురళీకృష్ణ
- రైల్వేశాఖ నుంచి జీ ప్లస్ 4కు మాత్రమే అనుమతి
- అగ్నిమాపకశాఖ, పీసీబీ నుంచి కూడా సరైన అనుమతులు తీసుకోని వైనం
- గత నెల 18న నిర్మాణదారుడికి షోకాజ్ నోటీసులు

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాం బాబు సోదరుడు, పొన్నూరు వైసీపీ ఇన్‌చార్జ్ మురళీకృష్ణకు షాక్ ఇచ్చేందుకు అధికా రులు రెడీ అవుతు న్నారు. గుంటూరులోని పట్టాభిపురంలో ఆయన నిర్మించిన గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్‌కు నగరపాలక, రైల్వే, అగ్నిమాపకశాఖ, పీసీబీ నుంచి పూర్తిస్థాయి అనుమతులు తీసుకోలేదన్న కారణంతో



## మేం అక్కడ రాళ్లు రప్పలు చూస్తే చంద్రబాబు మహానగరాన్ని చూశారు

- జిల్లా కలెక్టర్లతో సమావేశం
- హాజరైన పవన్ కల్యాణ్
- గత ప్రభుత్వం వల్ల వ్యవస్థల మూలాలు కదిలిపోయాయని వ్యాఖ్యలు
- ప్రజల కోసమే కూటమిగా ఏర్పడ్డామని వెల్లడి

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**జిల్లా కలెక్టర్లతో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రసంగించారు. గత ప్రభుత్వం చేసిన పనులు ఏ స్థాయికి వెళ్లాయంటే... అన్ని వ్యవస్థల మూలాలు కదిలిపోయాయని వివరించారు. వీటిని సరిదిద్దుకోవడానికి, తాము అన్ని విభేదాలను



## తెలంగాణ హైకోర్టులో మోహన్ బాబుకు ఊరట

- విచారణకు హాజరు కావాలని మోహన్ బాబుకు పోలీసుల నోటీసులు
- స్టే ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించిన మోహన్ బాబు
- 24వ తేదీ వరకు మినహాయింపు ఇచ్చిన హైకోర్టు
- 2 గంటలకోసారి మోహన్ బాబు ఇంటి వద్ద చూసి రావాలని పోలీసులకు ఆదేశం




**పెన్ పవర్ డెస్క్:**సినీ నటుడు మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. మోహన్ బాబుకు పోలీసులు జారీ చేసిన నోటీసులపై హైకోర్టు స్టే ఇచ్చింది. మోహన్ బాబు, మంచు మనోజ్ పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ క్రమంలో ఇరువురికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. రాచకొండ పోలీసులు తనకు ఇచ్చిన నోటీసులపై స్టే ఇవ్వాలని కోరుతూ మోహన్ బాబు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం రాచకొండ పోలీసులు జారీ చేసిన నోటీసులపై స్టే ఇచ్చింది. అలాగే, పోలీసుల ముందు విచారణకు హాజరయ్యేందుకు ఈ నెల 24వ తేదీ వరకు మినహాయింపు ఇచ్చింది. జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. తదుపరి విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది.ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా... మోహన్ బాబుపై నమోదైన కేసులను ప్రభుత్వ న్యాయవాది హైకోర్టుకు వివరించారు. పరస్పర ఫిర్యాదులతో కేసులు నమోదైనట్లు తెలిపారు. నిన్న సాయంత్రం జర్నలిస్ట్‌పై దాడి కేసులో మోహన్ బాబుపై మరో క్రిమినల్ కేసు నమోదైందని

వివరాలు 2లో..

## మాజీ మంత్రి పేర్ని నాని భార్యపై కేసు నమోదు...



- గత ప్రభుత్వ హయాంలో పేర్ని నాన్ని తన భార్య పేరుపై గిడ్డంగి నిర్మాణం
- ఆ తర్వాత దాన్ని పౌరసరఫరాల శాఖకు అద్దెకు ఇచ్చిన వైనం
- ఇటీవల ఆ గిడ్డంగిని తనిఖీ చేసిన అధికారులు
- పీడీఎఫ్ బియ్యం నిల్వల్లో 185 టన్నులు మాయమైనట్లు గుర్తింపు

వివరాలు 2లో..

## అమెరికాతో 553 మిలియన్ డాలర్ల రుణ ఒప్పందాన్ని ఉపసంహరించుకున్న అదానీ పోర్ట్స్

- కొలంబోలో పోర్టు అభివృద్ధికి డీఎఫ్‌సీతో 553 మిలియన్ డాలర్ల ఒప్పందం
- ఫైలింగ్‌లో ఈ విషయాన్ని వెల్లడించిన అదానీ పోర్ట్స్
- కంపెనీ మూలధనం, రాబడి నుంచి పోర్టును అభివృద్ధి చేయాలని నిర్ణయం

**పెన్ పవర్ డెస్క్:**అమెరికా ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డీఎఫ్‌సీ)తో కుదుర్చుకున్న 553 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని భారత బిలియనీర్ అదానీకి చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్ (ఏపీఎస్ఈజడ్) లిమిటెడ్ ఉపసంహరించుకుంది. శ్రీలంక రాజధాని కొలంబోలో ఓడ రేవు అభివృద్ధికి గాను ఈ రుణం ఒప్పందం కుదుర్చుకుంది. అయితే, ఇప్పుడీ ఒప్పందం నుంచి వెనక్కి తగ్గినట్టు సోమవారం రాత్రి ఏపీఎస్ఈజడ్ ఫైలింగ్‌ను బట్టి తెలిసింది. రుణ ఒప్పందం నుంచి వెనక్కి తగ్గిన నేపథ్యంలో కంపెనీ తన ఆదాయం, ఇతర మూలాల నుంచి వచ్చిన డబ్బు, మూలధనం నుంచి ఖర్చు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. కాగా, అదానీపై ఇటీవల అమెరికాలో తీవ్ర అభియోగాలు నమోదయ్యాయి. సోలార్ ప్రాజెక్టుల కోసం భారత్‌లో ప్రభుత్వ అధికారులకు ముడుపులు ఇచ్చేందుకు అమెరికాలోని పెట్టుబడిదారుల నుంచి 265 మిలియన్ డాలర్లు సేకరించినట్టు కేసు నమోదైంది. అయితే, అమెరికా ఆరోపణలను అదానీ గ్రూప్ కొట్టిపడేసింది. అదానీ ప్రస్తుతం ఆసియా కుబేరుల్లో రెండోస్థానంలో ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ తొలి స్థానంలో కొనసాగుతున్నారు.



## ఎడిటర్ వ్యూ

# మళ్లీ మొదటికొచ్చిన సిరియా కథ

సిరియా చరిత్ర చక్రంలా తిరుగుతోంది. రెబల్స్ మళ్లీ రాజ్యం ఏలే పరిస్థితి వచ్చింది. ఇటీవల, సిరియాలో రేగిన కలవరం తర్వాత తాజాగా ఆ దేశం మళ్లీ రెబల్స్ చేతికి వచ్చేసింది. సిరియా రాజధాని డమాస్కస్‌లో ఉగ్ర గ్రూపు మరోసారి జెండా పాతింది. పన్నెండేళ్ల అంతర్యుద్ధం ముగిసిందిని అనుకునేలోపై రెబల్స్ రాజ్యం మళ్లీ మొదలయ్యింది. ఇప్పటి వరకూ ఎలాగోలా నెట్టుకొచ్చిన సిరియా అధ్యక్షుడు అసద్.. చివరికి రష్యా పారిపోయి తలదాచుకోవాల్సి వచ్చింది.ప్రపంచంలో అత్యంత క్రూరమైన, సుదీర్ఘమైన, పాపులరిటీకి దూరంగా ఉన్న యుద్ధం సిరియా అంతర్యుద్ధం. దశాబ్ధాలుగా అక్కడి ప్రజలు పీల్చిన గాలిలో రక్తం వాసనే ఎక్కువ. చిరిగిన విస్తరిలో భోజనం చేస్తూ బతికిన జీవితాలు అవి. పూర్తిగా తూట్లు పడిన దేహంలో ఉన్న ఆత్మల్లా అక్కడి ప్రజలు జీవించారు. అరవై ఏళ్ల పాటు ఒకే పాలన కింద ఉన్న దేశాన్ని తీవ్రవాదులు తుక్కు తుక్కు చేశారు. 2011లో ప్రారంభమైన సిరియన్ అంతర్యుద్ధం లక్షలాది మంది జీవితాలను నాశనం చేసింది. దేశం లోపల నుండి, బయట నుండి పనిచేసిన శక్తులు ఆ దేశాన్ని కనీసం ఆరు 'స్వతంత్ర' ప్రాంతాలుగా విభజించారు. ఇది ప్రపంచం దాదాపు మరచిపోయిన యుద్ధం.ఇప్పుడు చక్రం మళ్లీ మొదటికొచ్చింది. 12 సంవత్సరాల కిరాతక యుద్ధం తర్వాత మరోసారి రెబల్స్ రాజ్యం దక్కించుకున్నారు. నవంబర్ 30న చేసిన మెరుపు దాడిలో తిరుగుబాటుదారులు అలెప్పోను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. డిసెంబరు 8న హయాత్ తహ్రీర్ అల్- షమ్ తిరుగుబాటుదారులు అకస్మాత్తుగా చేసిన దాడితో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రాంతాలన్నీ వారి స్వాధీనంలోకి వచ్చాయి. కేవలం 10 రోజుల్లో రాజధాని నగరం డమాస్కస్‌లోకి ప్రవేశించిన రెబల్స్ ప్రెసిడెంట్ ప్యాలెస్‌లో జెండా పాతారు1963 తిరుగుబాటులో సిరియాలో అధికారంలోకి వచ్చిన అరబ్ సోషలిస్ట్ గ్రూప్ అయిన బాత్ పార్టీ ఇప్పుడు కుప్పకూలిపోయింది. 50 ఏళ్ల అస్సాద్ కుటుంబ పాలను ముగిసింది. సిరియాలో రష్యా, ఇరాన్‌ల ప్రభావాన్ని రెబల్స్ గ్రూపులు భారీ దెబ్బ కొట్టాయి. దశాబ్ధాల సంఘర్షణలో క్లిష్టమైన సమయాల్లో అస్సాద్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన మిత్రదేశాలకు పెద్ద షాక్ ఇచ్చాయి. ఎలాంటి సైనిక చర్యలు లేకుండానే రెబల్ శక్తులు రాజధానిలోకి ప్రవేశించాయి. కార్లలో, కాలినడకన వేలాది మంది ప్రజలు డమాస్కస్ సెంటర్లో చేరి, 50 ఏళ్ల అస్సాద్ కుటుంబ పాలన నుండి స్వేచ్ఛ వచ్చిందంటూ నినాదాలు చేశారు.బంగ్లాదేశ్, శ్రీలంకలో జరిగినట్లు అల్-రౌదా ప్రెసిడెన్షియల్ ప్యాలెస్ లోపల ప్రజలు వీరంగం సృష్టించారు. సిరియా ప్రభుత్వం వేలాది మందిని నిర్బంధించిన డమాస్కస్ శివార్లలోని పెద్ద జైలు నుండి ఖైదీలను విడుదల చేశారు. ఇన్నాళ్లుగా అస్సాద్‌కు కీలక మద్దతుగా ఉన్న హిజ్బుల్లా, తన బలగాలన్నింటినీ ఉపసంహరించుకుంది. అస్సాద్ పాలన ముగిసినట్లు సిరియా ఆర్మీ కమాండ్ డిసెంబర్ 8న అధికారులకు తెలియజేసింది. అయితే, హమా, హోమ్స్, డేరా గ్రామీణ ప్రాంతాల్లో తమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని సిరియా సైన్యం ప్రకటించింది. కొన్ని రోజులుగా కనిపిస్తున్న ఉద్రిక్త పరిస్థితులపై బహిరంగంగా మాట్లాడని అస్సాద్, అదే డిసెంబర్ 8న డమాస్కస్ నుండి ఎటో వెళ్లిపోయినట్లు సిరియన్ ఆర్మీ అధికారులు వెల్లడించారు. అప్పటికింకా.. రెబల్స్ రాజధానిలోకి ప్రవేశించలేదు. సైన్యం మోహరించే సంకేతం కూడా లేదు. కానీ, అస్సాద్ పలాయనం చిత్తగించాల్సి వచ్చింది. రష్యాలో తలదాచుకున్నాడని అంతా చెబుతున్నప్పటికీ.. ఇప్పుడు అస్సాద్, ఆయన భార్య అస్మా, పిల్లల ఆచూకి మాత్రం తెలియలేదు.అయితే, శాంతియుతంగా అధికారాన్ని అప్పగించాలని ఆదేశాలు ఇవ్వడంతో అస్సాద్ పదవీ విరమణ చేసి దేశం విడిచి వెళ్లినట్లు రష్యా విదేశాంగ శాఖ పేర్కొంది. ప్రస్తుతం, పూర్తి కార్యనిర్వాహక అధికారాలు రెబల్ గ్రూప్, హయాత్ తహ్రీర్ అల్- షమ్ చేతికి వచ్చేసాయి. ఈ అనూహ్య పరిణామాన్ని సిరియన్లు సంతోషంగా స్వాగతించారంటూ? సిరియా ప్రధాన మంత్రి మహ్మద్ ఘాజీ అల్-జలాలీ ఎన్నికలకు పిలుపునిచ్చారు. ఈ విజయం ఇస్లామిక్ స్టేట్ విజయంగా హయాత్ తహ్రీర్ అల్- షమ్ కమాండర్ అబూ మొహమ్మద్ అల్-గోలానీ పేర్కొన్నారుఇది, సిరియా రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే ప్రయత్నాల్లో చెప్పుకోదగ్గ పరిణామం అనుకోవాలి. అయితే, ఈ మార్పు గురించి చర్చించడానికి సిరియా ప్రధాని.. రెబల్స్ కమాండర్ అల్-గోలానీతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం, తుర్కియే-మద్దతుగల సిరియన్ దళాలు ఉత్తర సిరియాలోని మన్‌బిజ్ ప్రాంతంలో దాదాపు 80% ఆధీనంలోకి తీసుకున్నాయి. అక్కడ కుర్దిష్ దళాలపై విజయానికి దగ్గరగా ఉన్నాయని టర్కీ భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఈ తరుణంలో.. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ డిసెంబర్ 7న దోహాలో సిరియా కోసం ఐ.ఔ. రాయబారి గీర్ పెడెర్సన్‌తో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.సిరియాలో పరిస్థితిని స్థిరీకరించడానికి అవసరమైన చర్యల గురించి చర్చించినట్లు సమాచారం. అయితే, తాజాగా సెర్గీ లావ్‌రోవ్ మాట్లాడుతూ సిరియాను ఆక్రమించిన హయాత్ తహ్రీర్ అల్- షమ్ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ప్రకటించారు. ఐక్యరాజ్య సమితి రెజల్యూషన్ 2020-2024 ప్రకారం, రెబల్స్ కట్టుబడి ఉండాలనీ.. దాన్ని అతిక్రమించడం అనర్థానికి దారి తీస్తుందనీ.. సిరియన్ ఆర్మీకి సైనికపరంగా రష్యా అండగా ఉంటుందని వెల్లడించారు.ఇక, హయాత్ తహ్రీర్ అల్- షమ్, సిరియాను తన సొంతం చేసుకున్నప్పటికీ.. ఇది సిరియాలో మరో భయంకరమైన సంఘర్షణకు దారితీసే పరిస్థితుల లేకపోలేదు. ఇప్పుడు, సిరియన్లు పూర్తి స్థాయి అంతర్యుద్ధాన్ని ఒంటరిగా ఎదుర్కోవలసి ఉంటుంది. అయితే, ఇందులో రష్యా కొన్ని పరిస్థితులలో సిరియన్ ప్రజలకు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. అస్సాద్ మిత్రదేశమైన రష్యా, అసద్‌కు సహాయం చేయడానికి సిరియా అంతర్యుద్ధంలో 2015లో జోక్యం చేసుకుంది. అయితే, మూడేళ్లుగా రష్యా సైనిక వనరులు ఎక్కువగా ఉక్రెయిన్‌లో ఉండటంతో, ఈసారి సిరియాలో పరిస్థితిని ప్రభావితం చేసే సామర్థ్యం చాలా పరిమితంగా కనిపిస్తోంది. కానీ, ప్రస్తుతం సిరియాలో రెండు మిలటరీ ఫెసిలిటిస్‌ని నిర్వహిస్తున్న రష్యా సమయం చూసి, స్పందించే అవకాశం లేకపోలేదు.

# సీసీటీవీ ఫుటేజి మాయం... మోహన్ బాబు మేనేజర్ కిరణ్ అరెస్ట్

- మొదటి పేజీ తరువాయి
సీసీ టీవీ ఫుటేజ్, హార్డ్ డిస్క్ లు ఎత్తుకెళ్లారని కిరణ్,విజయ్ అనే ఇద్దరి వ్యక్తులపై డిసెంబర్ 9న మనోజ్ ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.. కిరణ్ ను ఇవాళ అరెస్ట్ చేయగా.. మనోజ్ పై దాడి జరిగినప్పటి నుంచి విజయ్ అనే మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. పోలీసులు అతడి కోసం గాలిస్తున్నారు.

**మళ్లీ అన్నదమ్ముల వార్నింగ్**

మరో వైపు తమ కుటుంబ సమస్యను కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకుంటామని చెప్పిన మంచు బ్రదర్స్ జల్ పల్లిలోని మోహన్ బాబు ఫాంహౌస్ దగ్గర మరోసారి ఉద్రిక్తత వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నారు. ఫాంహౌస్ నుంచి ప్రైవేట్ వ్యక్తులు బయటకు వెళ్లిపోవాలని మనోజ్ వార్నింగ్ ఇచ్చారు. వెంటనే విష్ణు జోక్యం చేసుకుని ఇక్కడ ప్రైవేట్ వ్యక్తులు ఎవరూ లేరని బదులిచ్చారు. మనోజ్ కు సంబంధించిన ప్రైవేట్ వ్యక్తులు కూడా బయటకు వెళ్లాలని విష్ణు వారికి వార్నింగ్ ఇచ్చారు. పోలీసులు ప్రైవేట్ వ్యక్తులనంతా ఫాంహౌస్ నుంచి బయటకు పంపారు. దీంతో మళ్లీ ఏం జరుగుతుందోనని ఉత్కంఠ నెలకొంది.రాచకొండ సీపీ ముందు విచారణకు హాజరైన మనోజ్.. సమస్యను సామరస్యంగా పరిష్కించేందుకు తాను సిద్ధమని చెప్పారు. పోలీసులు తనకు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందన్నారు. ఇంతటితో ఈ వివాదాన్ని వదిలేయాలని చెప్పారు. వినయ్ అనే వ్యక్తి వల్లే తమ కుటుంబ సభ్యుల మధ్య గొడవలు వచ్చాయని చెప్పారు.

# అందరూ వాళ్ల మనుషులే... మరి బియ్యం ఎలా వస్తున్నాయి?

- మొదటి పేజీ తరువాయి
పోస్టులు ఏర్పాటు చేసుకున్నారు, పోర్టులో కస్టమ్స్ సిబ్బంది వాళ్ల మనుషులే, భద్రతా సిబ్బంది కూడా వాళ్ల మనుషులే... అయినప్పటికీ బియ్యం తరలిపోతున్నాయంటే ఎవరు కారణం? ఆరు నెలలుగా కూటమి పాలన జరుగుతున్నా చెక్ పోస్టులు దాటుకుని మరీ బియ్యం వస్తున్నాయంటే దీని వెనుక ఎవరున్నారు? అని ప్రశ్నించారు.

మంత్రి పయ్యావుల కేశవ్ వియ్యంకుడు బియ్యం ఎక్స్ పోర్ట్ లో నెంబర్ వన్ గా ఉన్నారు... ఇటీవల పోర్టులో డిప్యూటీ సీఎం తనిఖీలు చేశారంటున్నారు... కానీ పయ్యావుల వియ్యంకుడు ఎగుమతులు చేస్తున్న ఆ షిప్ ను మాత్రం తనిఖీ చేయలేదు అంటూ జగన్ ఆరోపించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసీపీ ప్రజాప్రతినిధులతో జగన్ ఇవాళ తాడేపల్లిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోనే ఆయన పైవ్యాఖ్యలు చేశారు.

# హెడ్ మాస్టర్‌లా వ్యవహరిస్తున్నారు.. సభలో అతిపెద్ద డిస్టబెన్స్ చైర్మనే

- మొదటి పేజీ తరువాయి
బుధవారం (డిసెంబర్ 11) ఖర్గే మీడియాకు వివరించారు. రాజ్యసభలో ఏర్పడుతోన్న అంతరాయాలకు అతిపెద్ద కారణం చైర్మన్ ధన్కడేనని.. సభలో ఆయన స్కూల్ హెడ్ మాస్టర్‌లా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. సభలో బీజేపీ అధికార ప్రతినిధిలా వ్యవహరిస్తూ.. విపక్షాలకు చెందిన సీనియర్ ఎంపీలను దూషిస్తున్నారని మండిపడ్డారు.

రాజ్యసభ ఛైర్మన్‌పై తమకు ఎలాంటి వ్యక్తిగత కోపం లేదని.. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి మరో మార్గం లేకే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. 1952 నుండి ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిని తొలగించే తీర్మానం ఏదీ ప్రవేశపెట్టలేదని.. ఎందుకంటే ఆ పదవిలో ఉన్నవారు ఎవరూ ధన్కడ్ లా వ్యవహరించలేదన్నారు. నిష్పాక్షికంగా, రాజకీయాలకు అతీతంగా నిబంధనల ప్రకారం సభను నడిపారని గుర్తు చేశారు. ధన్కడ్ మాత్రం అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ.. బీజేపీ అధికార ప్రతినిధిలా నడుచుకుంటున్నారని.. అందుకే దేశ చరిత్రలో తొలిసారిగా తప్పని పరిస్థితుల్లో రాజ్య సభ చైర్మన్ ను తొలగించేందుకు అవిశ్వాస తీర్మానం తీసుకురావాల్సి వచ్చిందని తెలిపారు.

కాగా, బీజేపీ తొత్తులా వ్యవహిస్తున్నరని.. సభలో తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదంటూ రాజ్య సభ చైర్మన్ జగదీప్ ధన్కడ్ పై విపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి తీసుకువచ్చిన ఈ నో కాన్ఫిడెన్స్ మోషన్ కు కూటమిలోని టీఎంసీ, ఆప్, ఇతర పార్టీలు మద్దతు ఇచ్చాయి. అయితే, సంఖ్యా బలం ప్రకారం ఈ తీర్మానం ఆమోదం పొందే అవకాశం లేదు. ఎందుకుంటే సభలో ఇండియా కూటమికి మెజార్టీ లేదు. రాజ్యసభలో బీజేపీ, దాని మిత్రపక్షాలకు 121 మంది సభ్యులు ఉండగా.. ప్రతిపక్షాలకు 86 మంది సభ్యులున్నారు. న్యూట్రల్ గా ఉన్న వైఎస్ఆర్‌సీపీ, బీజేడీ, ఏఐఏడీఎంకే, బీఆర్ఎస్, బీఎస్పీ వంటి పొత్తులేని పార్టీలకు రాజ్య సభలో మొత్తం 24 మంది సభ్యులు ఉన్నారు.

# మంత్రి లోకేశ్ ను మెచ్చుకున్న ఏపీ సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి
ఫలితాలను రాబట్టుకోవచ్చని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ నిరంతర ప్రయత్నం, కృషి వల్లే గూగుల్ కంపెనీతో ఎంవోయూ కుదిరిందని వివరించారు. ఈమేరకు ఏపీ సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో మంత్రి నారా లోకేశ్ ను చంద్రబాబు మెచ్చుకున్నారు.
గూగుల్ కంపెనీ ఏర్పాటుకు కుదిరిన ఎంవోయూతో విశాఖలో అభివృద్ధి మరింత ఊపందుకుంటుందని చెప్పారు. ప్రతి సంక్షోభంలోనూ అవకాశాలు ఉంటాయని చెప్పారు. సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వ లక్షణం అని అన్నారు. హార్డ్ వర్క్ ముఖ్యం కాదు... స్మార్ట్ వర్క్ కావాలని చెప్పారు. ప్రజాచైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని చంద్రబాబు పేర్కొన్నారు.

**ప్రభుత్వ విధానాలతోనే రాష్ట్రానికి పెట్టుబడులు**

రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, పారిశ్రామిక పాలసీలతో ఆంధ్రప్రదేశ్ లో బిజినెస్ ఫ్రెండ్లీ వాతావరణం ఏర్పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఇది దేశవిదేశాలకు చెందిన పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని వివరించారు. కొత్త ఉపాధి అవకాశాలకు బాటలు వేస్తోందని తెలిపారు. గూగుల్ కంపెనీతో ఎంవోయూ సందర్భంగా ఆ కంపెనీ ప్రతినిధులతో అమరావతిలో భేటీ అయినట్లు సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.
వైస్ ప్రెసిడెంట్ బికాశ్ కోలీ నేతృత్వంలో గూగుల్ ప్రతినిధి బృందం తనను కలిసిందన్నారు. భారత్ లో వ్యాపార విస్తరణకు సంబంధించిన ప్రణాళికలను వారు తనకు వివరించారని, దేశంలోని వివిధ రాష్ట్రాలను కాదని ఏపీతో గూగుల్ ఒప్పందం కుదుర్చోవడం గర్వంగా ఉందని చెప్పారు. గ్లోబల్ టెక్నాలజీ లీడర్ గూగుల్ వంటి సంస్థలతో భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మేం అక్కడ రాళ్లు రప్పలు చూస్తే చంద్రబాబు మహానగరాన్ని చూశారు

- మొదటి పేజీ తరువాయి
పక్కనబెట్టి ఐక్యంగా ముందుకు కదిలామని పవన్ వివరించారు.
"మేం కలిసికట్టుగా కదం తొక్కామంటే అందుకు కారణం... ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసమే. ప్రజలకు ఇబ్బందులు కలగకూడదు... అనే కారణంతో మేం పొత్తు కుదుర్చుకుని కూటమిగా ఏర్పడ్డాం. నేను పలు శాఖలపై సమీక్ష చేస్తే... ఏదీ కూడా నియయావళి ప్రకారం ఉన్నట్టు కనిపించడంలేదు. చాలా అంశాలు రూల్ బుక్ కు వ్యతిరేకంగా ఉన్నాయి. అనేక ఆర్థిక అక్రమాలు నా దృష్టికి వచ్చాయి. ప్రజలు మా నుంచి చాలా ఆశిస్తున్నారు. మేం రాజకీయ నాయకులం ఏది మాట్లాడినా, క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ చేయగలిగేది మీరే (కలెక్టర్లు). గత ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు పెట్టిందో అందరికీ తెలుసు. ఉన్నతాధికారులతో, రెవెన్యూ యంత్రాంగం చేత సినిమా టికెట్లు అమ్మించడం నుంచి ఇసుక దోపిడీ వరకు అనేక పనులు చేయించింది.కామన్ మేన్ గా బయటి నుంచి చూస్తే మాకు ఎలా అనిపించిందంటే... ఎంతో సీనియర్ ఐఏఎస్ అధికారులు ఉండి కూడా ఎందుకు ఇలాంటి వాటిపై ప్రశ్నించలేకపోయారనిపించింది. ఎంతో కష్టపడి ఐఏఎస్ కు ఎంపికైన మీరు ఈ స్థాయిలో అక్రమాలు జరుగుతుంటే ఎందుకు మాట్లాడడం లేదు అని మాకు ఆశ్చర్యం వేసింది.
శ్రీలంక, సిరియా వంటి దేశాల్లో ఏం జరిగిందో చూశాం. నిస్సహాయత నుంచి పెల్లుబుకిన ప్రజాగ్రహం ప్రభుత్వ పతనాలకు కారణమైంది. ఇవాళ్టికీ మా ఆఫీసు వద్దకు వచ్చి ప్రజలు తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. నేను కాస్త కఠినంగా చెప్పేదేంటంటే... ప్రభుత్వ యంత్రాంగాలు సరిగా లేకపోతే ప్రజలు తప్పకుండా తిరగబడతారు. ఇలాంటివి మనం చాలా దేశాల్లో చూశాం.సైబరాబాద్ వంటి సిటీని క్రియేట్ చేసిన వ్యక్తి చంద్రబాబు. ఆయనొక అవిశ్రాంత శ్రామికుడు. ఇప్పుడు మనం హైదరాబాద్ లో ఫ్లైఓవర్లపై వెళుతుంటే... ఒకప్పుడు అక్కడి రాళ్లు రప్పల మధ్య ఒక నగరాన్ని చూడగలిగిన వ్యక్తి చంద్రబాబు. మనమెవ్వరం అంతదూరం ఆలోచించలేకపోయాం. మనకు అక్కడ రాళ్లు రప్పలు కనిపించాయే కానీ, చంద్రబాబుకు మాత్రం అక్కడొక మహానగరం కనిపించింది. నాడు ఉమ్మడి రాష్ట్రాన్ని ఆయన ముందుకు తీసుకెళ్లిన విధానం అభినందనీయం. నేను అధికారులను ఈ సందర్భంగా అర్థిస్తున్నాను... ప్రభుత్వానికి సహకరించండి. మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టులో మూడు చెక్ పోస్టులు పెట్టిన తర్వాత కూడా అక్రమాలు ఆగలేదంటే... మేం ఎవర్ని తప్పుబట్టాలో తెలియడంలేదు. ఒకరి వైపు వేలెత్తి చూపడం ఈజీనే. ఇది కలెక్టర్లు, ఎస్పీలు బాధ్యత వహించాల్సిన అంశం. ఈ విషయాన్ని వాళ్లెలా విస్మరిస్తారు? కాకినాడ పోర్టును ఆవిధంగా వదిలేస్తే... కసబ్ వంటి ఉగ్రవాదులు సులభంగా దేశంలో చొరబడరా? నాడు ముంబయిలో ఏం జరిగిందో అందరం చూశాం. ఉదాసీనత కారణంగా.... ఉగ్రవాదుల దాడులతో 300కి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇసుక విషయంలో కూడా చంద్రబాబు మొత్తుకుంటున్నారు. ఇసుక విధానంలో జోక్యం చేసుకుంటే కఠిన చర్యలు తప్పవని ప్రజాప్రతినిధులను హెచ్చరించారు. మనం ఉన్నది ప్రజలకు సేవ చేయడానికి. మనం అందుకోసమే పనిచేద్దాం.... అందుకోసమే అంకితమవుదాం" అని పవన్ వివరించారు.

# అదే మనకు శ్రీరామ రక్ష

- మొదటి పేజీ తరువాయి
కష్టపడి పనిచేసినప్పుడు ఫలితాలు రాకపోతే ఉపయోగం ఉండదు. అందుకే హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ చేయాలి. అందుకోసం రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ సొసైటీగా మార్చాల్సిన అవసరం ఉంది. అయితే నాలెడ్జ్ ఎకానమీకి, నాలెడ్జ్ సొసైటీకి తేడా ఉంది. మున్ముందు ప్రజలు హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేసే పరిస్థితి రావాలనుకుంటున్నాం" అని సీఎం చంద్రబాబు అభిలషించారు.

## చంద్రబాబు కాబట్టి సరిపోయింది!

- మొదటి పేజీ తరువాయి
అనుగుణంగా పనిచేయడానికి, ప్రభుత్వ పాలనను సమీక్ష చేసుకుని, సరిదిద్దుకుంటూ ముందుకు పోవడానికి ఈ సమావేశం ఉపయోగపడుతుందని భావిస్తున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలను, ఆదేశాలను అమలు చేయడం కోసం మనమందరం ఇవాళ ఇక్కడ సమావేశం అయ్యామని పేర్కొన్నారు. "సీఎం చంద్రబాబుతో నా ప్రస్థానం 30 ఏళ్ల కిందట ప్రారంభమైంది. 95లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎంత ఆరాటం, తపనతో పనిచేశారో... 30 ఏళ్ల తర్వాత కూడా అంతకుమించిన ఉత్సాహంతో ఆయన పనిచేస్తుండడం ఇవాళ చూస్తున్నాం. ఆయన వెంట సుదీర్ఘకాలం నడిచిన వ్యక్తిగా... ఆయనలో నాకు స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఈ మిగిలిన జీవితం ఇక ప్రజల కోసమే అనే ఒక ప్రధాన లక్ష్యంతో, ప్రతి విషయంలోనూ ఒక మానవతా కోణం ఉండాలని ఆయన పడుతున్న తపన మనందరికీ స్ఫూర్తిదాయకం. అయితే, ఇది సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చేందుకు సమయం కాదు... క్లుప్తంగా విషయం వివరిస్తాను. నాలుగోసారి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక ఆయనకు వారసత్వంగా వచ్చింది... రూ.10 లక్షల కోట్ల అప్పు! అప్పులు తీర్చడానికి మళ్లీ అప్పు చేయాల్సిన పరిస్థితి! అప్పులపై వడ్డీ చెల్లించడానికి మళ్లీ అప్పు చేయాల్సిన పరిస్థితి! గత ఏడాది రాష్ట్ర ఆదాయంలో 99 శాతం జీతభత్యాలకు, పెన్షన్లకు మాత్రమే సరిపోయింది. అంతకుముందు సంవత్సరం చూస్తే.. జీతాలు చెల్లించడానికి కూడా అప్పులు చేశారు. చెల్లించాల్సిన బకాయిలే రూ.1.30 లక్షల కోట్లు ఉన్నాయి. అత్యంత బాధాకరమైన పరిస్థితి ఏమిటంటే... ప్రతి వ్యవస్థను నాశనం చేశారు. ఒకవైపు అప్పులు, మరోవైపు రాష్ట్రంలో ఆగిపోయిన ప్రాజెక్టులు... ఇవీ చంద్రబాబుకు వారసత్వంగా వచ్చిన అంశాలు. మామూలు వ్యక్తి అయితే ఇలాంటి సమస్యలతో నిద్ర కూడా పోలేరు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి ఇబ్బంది లేదు. చంద్రబాబు ఎంతో సమర్థతతో ఒక్కో అంశాన్ని చక్కదిద్దుకుంటూ వస్తున్నారు" అని పయ్యావుల వివరించారు.

## అంబటి రాంబాబు సోదరుడికి షాక్.. షోకాజ్ నోటీసు జారీ చేసిన ప్రభుత్వం

- మొదటి పేజీ తరువాయి
అధికారులు షోకాజ్ నోటీసులు జారీచేశారు. దీనికి ఆయన స్పందించకపోవడంతో దానిని కూల్చడం, లేదంటే సీజ్ చేయడం, లేదంటే ప్రాసిక్యూషన్ కోసం కోర్టుకు వెళ్లడంలలో ఏదో ఒకటి చేయాలన్న నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది.గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్‌కు జీ ప్లస్ 4కు మాత్రమే రైల్వే శాఖ అనుమతి ఇచ్చింది. అయితే, అనుమతులను ఉల్లంఘించి అంతకుమించి అంతస్తులు నిర్మిస్తున్నట్టు గతేడాది గుర్తించిన రైల్వే ఎన్‌వోసీని రద్దు చేసింది. ఈ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన ఈ నిర్మాణంపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదంటూ ఎమ్మెల్యే ధూలిపాళ్ల నరేంద్ర ప్రశ్నించడంతో ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. పలు ఉల్లంఘనల నేపథ్యంలో గత నెల 18న షోకాజ్ నోటీసులు పంపిన నగర పాలక సంస్థ అధికారులు గతంలో ఇచ్చిన అనుమతులు ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని కోరింది. మరోవైపు, రైల్వేశాఖ ఎన్‌వోసీ ఇవ్వడం లేదంటూ నిర్మాణదారుడు హైకోర్టును ఆశ్రయించడంతో రెండువారాల వరకు నిర్మాణాలపై ఎలాంటి చర్యలు వద్దని నగరపాలక సంస్థను హైకోర్టు ఆదేశించింది.


## మాజీ మంత్రి పేర్ని నాని భార్యపై కేసు నమోదు...

**పెన్ పవర్ డెస్క్:** రేషన్ బియ్యం అక్రమాల నేపథ్యంలో వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి పేర్ని నాని భార్య జయసుధపై కేసు నమోదైంది. పౌరసరఫరాల శాఖ అధికారి కోటిరెడ్డి ఫిర్యాదు మేరకు మచిలీపట్నం పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో పేర్ని నాన్ని తన భార్య జయసుధ పేరుపై గిడ్డంగిని నిర్మించారు. ఆ తర్వాత దాన్ని పౌరసరఫరాల శాఖకు అద్దెకు ఇచ్చారు. అయితే, ఇటీవల ఆ గిడ్డంగిని తనిఖీ చేసిన అధికారులు పీడీఎఫ్ బియ్యం నిల్వల్లో తేడా ఉండడం గుర్తించారు. ఏకంగా 185 టన్నుల బియ్యం మాయమైనట్లు తేలింది. అయితే, వేబ్రిడ్జి సరిగా పనిచేయడం లేదని పేర్ని నాని సమర్థించుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో అధికారి కోటిరెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు పేర్ని నాని అర్ధాంగి జయసుధపై కేసు నమోదు చేశారు.

## తెలంగాణ హైకోర్టులో మోహన్ బాబుకు ఊరట

- మొదటి పేజీ తరువాయి
కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ వ్యవహారంలో పోలీసుల నోటీసులు అందుకున్న మంచు మనోజ్ ఈ రోజు విచారణకు హాజరయ్యారని కోర్టుకు తెలిపారు.మోహన్ బాబు ఇంటి వద్ద గస్తీ ఏర్పాటు చేయాలని ఆయన తరఫు న్యాయవాది కోర్టును కోరారు.అయితే నిత్యం గస్తీ ఏర్పాటు చేయడం కుదరదని ప్రభుత్వం తరఫు న్యాయవాది తెలిపారు. అయితే రెండు గంటలకు ఓసారి పోలీసులు అక్కడి పరిస్థితులను గమనించి వస్తారన్నారు.
దీంతో, రెండు గంటలకోసారి పోలీసులు మోహన్ బాబు ఇంటి వద్దకు వెళ్లాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ వరకు పరిస్థితిని పర్యవేక్షించాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది.

పెన్ పవర్
ప్రకాశం



# నకిలీ స్టాంప్‌ల కలకలం

### నకిలీ స్టాంప్ లతో 90 ఎకరాలు కబ్జా...

### నకిలీ స్టాంప్ తయారీలో నలుగురు అరెస్ట్, రిమాండ్

**పుల్లల చెరువు పెన్ పవర్ డిసెంబర్ 11**

పుల్లల చెరువు మండలంలో నకిలీ స్టాంప్ ల కలకలం రేపింది. నకిలీ స్టాంప్ లతో దాదాపు 90ఎకరాలు కబ్జా చేసేందుకు ప్రయత్నం చేసిన విషయం వెలుగులోకి రావటంతో అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేరినట్లు ఎస్ ఐ సంపత్ కుమార్ తెలిపారు. పుల్లల చెరువు మండలం మానేపల్లి గ్రామ రెవిన్యూ ఇలకాలలో సర్వే నంబర్ 24 లో 89.59ఎకరాల వ్యవసాయ భూమి నాగమోహన్ కిరణ్ అగ్రోఫామ్ అనే సంస్థకి మేనేజంగ్ పార్టనర్ గా ఉన్నట్లు నకిలీ స్టాంప్ లను తయారు చేసి పథకం ప్రకారం ఆ భూమి నుంచి ఆర్థికంగా లబ్దిపొందాలని కె వంశీ మోహన కృష్ణరెడ్డి, కె చంద్రలేఖ, గంటా శ్రీను, గంటి శ్రీనివాస్ సురేష్ కుమార్ లు నకిలీ స్టాంపులతో రిజస్ట్రేషన్ చేసుకున్నారు. 24 సర్వే నంబర్ లో 37 ఎకరాల భూమిని మల్లారెడ్డి సోమిరెడ్డి కి 37ఎకరాల 50 సెంట్ల భూమిని కె శ్రీదేవీ కి, 15ఎకరాల 9సెంట్ల భూమిని పులగం రామకృష్ణారెడ్డి అను ముగ్గురికి అప్పటి రాజానగరం సబ్ రిజిస్ట్రార్ మరియు యర్రగొండపాలెం సబ్ రిజిస్ట్రార్ ద్వారా పథకం ప్రకారం తప్పుడు డాక్యుమెంట్లను తయారు చేయించి రిజిస్ట్రార్ చేయించారని సత్తి నాగిరెడ్డి డిసెంబర్ 2 తేదీన ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పుల్లల చెరువు ఎస్సై సంపత్ కుమార్ దర్యాప్తు చేసీ కేసు నమోదు చేసి మార్కాపురం కోర్టులో హాజర్ పర్చగా ముద్దాయిలకు జ్యూడిషల్ రిమాండ్ విధించారని ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు.

### అర్ధరాత్రి ఒంటి గంటకు


# రాళ్ళపాడు ప్రాజెక్టు వద్దకు ఎమ్మెల్యే

**లింగసముద్రం పెన్ పవర్, డిసెంబర్ 11**

కందుకూరు నియోజకవర్గ రైతుల జీవనాడి రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ గేటు మరమ్మత్తులకు గురైంది. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా కాలువల గేట్లు మరమ్మత్తులకు చేరుకున్నాయి. గత రెండు రోజుల నుండి అధికారులు మరమ్మత్తులు చేస్తున్నా పని ముందుకు సాగడం లేదు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు మంగళవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ప్రాజెక్టు వద్దకు వెళ్లారు. వేకువజాము వరకు అక్కడే ఉండి జరుగుతున్న పనులను పరిశీలించారు. గత రెండు రోజుల నుండి జరుగుతున్న పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరమ్మతులకు గురైన గేటును పరిశీలించారు. ఆ సమయంలో ప్రాజెక్ట్ వద్దకు ఎమ్మెల్యే చేరుకోవడంతో అధికారులు ఉరుకులు పరుగులు మీద ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. నాగేశ్వరరావు వెంట కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు నార్నె రోశయ్య, తదితర టిడిపి నాయకులు ఉన్నారు.







## ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ

# అంతా బురదమయం

### ప్రయాణికులు దిగే ప్రాంతంలో గోతులు ,బురద

### ఇక్కట్లలో ప్రయాణికులు ,పట్టని యాజమాన్యం

### ఆర్టీసీ ఆవరణలో ని రెండు భాగంలో మురికి నీరు నిలువ

### పచ్చగా పాచిపట్టి దోమలాఉత్పత్తి కేంద్రంగా మారిన వైనం

### ఇక్కట్లలో ప్రయాణికులు ,పట్టని యాజమాన్యం

**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 11**

గిద్దలూరు లో ఏ పీ ఎస్ ఆర్టీసీ డిపోల ఇటు ప్రయాణికులు, అటు ఆర్టీసీ సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయిన ఆర్టీసీ యాజమాన్యం కు ఏమాత్రం పట్టటంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏపాటి వర్షంకురిసినా ఆప్రాంగణమంతా చిత్తడే. ఎటుచూసినా గోతుల మయమై వర్షాలకు ఎక్కడబడితే అక్కడనే నీరునిలిచి , మురుగుగా, బురదమయం అవుతుంది. ఈప్రాంతంలోనే దూరం నుంచి వచ్చిన ప్రయాణికులను దింపేస్తారు ఆబురాడలోనే ప్రయాణికులు దిగి అటు ,ఇటు దాటుకోలేక అవస్థలు పడటం జరుగుతుంది . ఆర్టీసీ ప్రాంగణానికి పడమటి భాగంలో వర్షపు నీరు బయటికి వెళ్లే వీలు లేకా నిలువఉంటుంది ఈ నీరు పచ్చగా పాచిపట్టి మురుగుగామారి దుర్గంధాన్ని వెదజల్లుతుంటుంది కాకుండా ఆమురికినీరు దోమలఉత్పత్తి కేంద్రాలుగా మారింది . అట్లే డిపోలో కి వెళ్లే మార్గంలో కూడా మురికి నీరు చేరి ఉంటుంది. ప్రయాణికుల ప్రాంగణం ముందువైపు , పడమటి వైపు గోతులు బురద తో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఎటు చూసినా ఏమున్నది గర్వకారణం అన్న చందంగా ఉంది . ఇంత రోతగా ఉన్నా ఆర్టీసీ యాజమాన్యాలు నిమ్మకునీరెత్తినట్లున్నారే తప్ప ఆగోతు లు పూడిపిద్దాం, బురదమాయమై రొచ్చుగా మారిన చోట అంత బ్లీచింగ్ , ఫీనాయిల్ లేదా కనీసం సున్నంనైనా చల్లిద్దామనే ఆలోచన కలగటం లేదు , ప్రయాణికులు అవస్థలు పడుతూ, ముక్కుమూసుకుని బస్సులో ఎక్కి ప్రాణిస్తున్నారు , బస్ ప్రాంగణంలో పారిశుద్ధ్యం కూడా అంతన్తమాత్రమే ఎక్కడ చూసినా చెత్తాచెదారం కనిపిస్తుంది సాయంత్రపు వేళల్లో బస్టాండ్లో కూర్చోవాలంటే నరకం చూడాల్సిందే , ఒకటే దోమల బెడద . ఇప్పటికీ అయినా ఆర్టీసీ యాజమాన్యం ఆర్టీసీ ప్రాంగణాన్ని మెరుగు పర్చి ప్రయాణికుల కు మురికి ఇబ్బందులు లేకుండాచూడాలని ఆర్తీసి ప్రయాణికుల సంఘం కోరుతుంది.





# కందుకూరులో స్కిల్ డెవెలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయండి

### కేంద్రమంత్రికి ఎంపీ వేమిరెడ్డి వినతి



**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 11**

కందుకూరులో సుమారు 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఖాదీ కార్యాలయం శిధిలావస్థకు చేరిందని, దాని స్థానంలో ఖాదీ, గ్రామ పరిశ్రమల కోసం స్కిల్ డెవెలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యస్థ పరిశ్రమల శాఖమంత్రి జితన్ రామ్ మాంఝీని విన్నవించారు. ఈ మేరకు బుధవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కేంద్రమంత్రిని కలిసిన ఎంపీ వేమిరెడ్డి ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సత్కరించారు. అనంతరం వివిధ అంశాలపై ఆయనతో చర్చించారు.

చేనేత కార్మికులకు ఉపాధి కల్పించడం, పేద చేనేత కార్మికుల స్వావలంబన లక్ష్యంతో సుమారు 50 ఏళ్ల క్రితం నెల్లూరు జిల్లా గ్రామ స్వరాజ్య సంఘం పేరుతో కందుకూరులో ఖాదీ కార్యాలయం ఏర్పాటు అయిందన్నారు. అయితే తదనంతర పరిణామాల వల్ల సదరు భవనం నిర్వీర్యం అయి, నిరుపయోగంగా మారిందన్నారు. ఎలాంటి పునరుద్ధరణకు నోచుకోలేదని కేంద్రమంత్రికి వివరించారు. రాష్ట్ర ఖాదీ కార్యాలయం.. ఈ సంస్థను మరొక పొరుగు సంస్థకు అప్పగించడానికి ప్రయత్నాలు చేసినా ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని ఎంపీ కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో పాత ఖాదీ కార్యాలయం స్థానంలో ఖాదీ గ్రామ పరిశ్రమల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ యోజన కింద కందకూరులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.



# మిరపలో తామర పురుగు నివారణకు చర్యలు తీసుకోండి

## ఉద్యానవన శాఖ అధికారిని శ్వేత





**బేస్తవారిపేట పెన్ పవర్ డిసెంబర్ 11**

బేస్తవారిపేట మండలంలోని కాజీపురం, కొత్తపేట గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి డి శ్వేత మాట్లాడుతూ మిరప పంట ఆశించు నల్ల తామర పురుగు యాజమాన్య పద్ధతులు. మిరపను ఆశించు తామర పురుగు పై ముడతను, నల్లి క్రింది ముడతకు దోహదపడతాయి. తామర పురుగులు మరియు నల్లిపురుగులను డైఫెమితుయురాన్, ఇంటర్ ప్రిడ్, సైనోపాడ్, పిప్రోనిల్, స్పైరో మే మేసిఫిన్ ఈ పురుగు మందులతో సమర్థవంతంగా నివారించవచ్చు ను. ఈ తామర పురుగులు మిరప తో పాటు వంగ, టమోటా, అలంకరణ మొక్కలను కూడా ఆశించ ప్రమాదం ఉంది. ప్రస్తుతం ఈ పురుగు ఉధృతి మిరప పండించే అన్ని ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది.మిరపలో పూతను ఆశించు తామర పురుగుల యాజమాన్య పద్ధతులు సిఫార్సు చేసిన మోతాదులోనే (260కేజీ యూరియా, 150 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ మరియు 48 కిలోల ఫొటాస్) ఎరువులను వేసుకోవాలి.నత్రజని ఎరువులను సిఫారసు మించి వాడితే పురుగు ఉధృతి పెరుగుతుంది. ఇవి మనం వాడే అన్ని రకాల పురుగుమందులను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉన్నందున కేవలం పురుగుమందుల ద్వారా వీటిని నివారించడం కష్టం.రైతుల ఆందోళనలో విపరీతంగా మందులు కొట్టడం వలన వీటిలో గ్రుడ్లు పెట్టే సామర్థ్యం ఎక్కువైనట్లు గమనించడం జరిగింది. కావున సింథటిక్ పైరి త్రాయిడ్ మందులను, స్పైనోసాడ్, ప్రోఫినోఫాస్, ఇమిడా క్లోప్రిడ్ లాంటి మందులు ఎక్కువసార్లు పిచ్చికారి చేయ రాదు.రైతులు సామూహికంగా ఎకరానికి 20 నుంచి 30 జిగురు పూసిన నీలిరంగు మరియు పసుపు రంగు ఆ అట్టలను పొలంలో పెట్టుకోవడం ద్వారా వీటి తల్లి పురుగులను నివారించుకునే అవకాశం ఉంది. వేప నూనే 1% లేదా ఆజాడిరక్టిన్ 1500 పి.పి.ఎం/3000 పి.పి.ఎం 2ఎంఎల్/లీటర్ నీటికి చొప్పున ఇతర మందులతో కలిపి పిచికారి చేయాలి. వీటితోపాటుగా0.50 గ్రా సర్ఫ్ గాని, జిగురు మందులను గాని కలిపి పిచికారి చేయాలి.సిఫార్సు చేసిన పురుగుమందులు పిప్రో నిల్ 80 40 గ్రా/ఎకరానికి లేదా ఫ్లక్స మెటామైడ్: 160 ఎంఎల్/ఎకరాకు, పిప్రో నిల్ 40%ఇమిడా క్లోప్రిడ్ 40% 40ఎంఎల్ ఎకరానికి లేదా సయాంట్రి నిలిప్రోల్ 10%ట 240ఎంఎల్/ఎకరానికి లేదా స్పైరో టెట్రామాట్ 150% ఓ డిట 160 ఎంఎల్/ఎకరానికి లేదా బ్రోఫిన లైట్: 34ఎంఎల్/ఎకరాకు లేదా స్పైనేటో రామ్ 11.71 ఏస్సీ 200ఎంఎల్/ఎకరానికి పై పురుగుమందులను ఉధృతిని బట్టి మార్చి మార్చి పిచికారి చేయాలి.పురుగుమందులను పిచికారి చేసుకునేటప్పుడు పూత లోపల కూడా తడిచేటట్లు పిచికారి చేయడం ద్వారా సిఫార్సు చేసిన మందుల ద్వారా ఈ పురుగులను సులువుగా నివారించవచ్చు.బవేరియా బాసియానా మరియు లెకాని సిలియం లెకాని అనే జీవ సిలింద్ర నాశినీ లను వాడుకోవచ్చు. (5 గ్రా/లీటర్ నీటికి కలిపి దీనితో పాటు ట్రైటాన్1000.5గ్రా ను కూడా కలపాలి). మార్కెట్లో లభించు బయోమందులను వాడుకోవడం తగ్గించాలి..ప్రస్తుతం ఈ పురుగు ఆశించిన పొలంలో రైతులు భయాందోళనలో విపరీతమైన మరియు విచక్షణారహితంగా పురుగుమందులు కొట్టడం ద్వారా పురుగు ఉధృతి ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నందున సిఫార్సు చేసిన పురుగుమందులను మాత్రమే వేప నూనెతో కలిపి పిచికారి చేయడం ద్వారా ఉధృతం తగ్గించుకోవచ్చునారు మొక్కలను ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తరలించేటప్పుడు జాగ్రత్త వహించవలసిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు జక్కం మెర్సీ, విలేజ్ విస్తరణ అధికారులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రముఖ వైద్యులు డాక్టర్ రంగారావు కుమారుని వివాహంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తు ముల



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్11**

శ్రీ శైలం క్షేత్రంలోని వాసవీ సత్రం కళ్యాణ మండపంలో బుధవారం గిద్దలూరు పట్టణానికి చెందిన డాక్టర్ బండారు వెంకట రంగారావు , డాక్టర్ మెడి శెట్టి సావిత్రి ల కుమారుడు ,మాజీ నగరపంచాయితీ చైర్మన్ బండారు వెంకట సుబ్బమ్మ మనవడు విరించి , పావని" లకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 11**

సుప్రసిద్ధ జ్యోతిర్లింగ క్షేత్రం,శ్రీ భ్రమ రాంబా శక్తిపీఠాని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తు ముల ఆశోక్ రెడ్డి బుధవారం నాడు దర్శించుకున్నారు శ్రీశైలంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి మొదట దర్శించుకొని వేద పండితుల ఆధ్వర్యంలో మల్లన్నకు ప్రత్యేక పూజాధికార్యక్రమాలు నిర్వహించారు అనంతరం మల్లన్న దేవేరి బ్రమరాంబా అమ్మవారిని దర్శించి పూజాలు నిర్వహించారు ఈ సందర్భంగా వేద పండితులు స్వామి వారి శేషవస్త్రం సమర్పించి , తీర్థ, ప్రసాదాలనొసంగి వేదాఆశీర్వచనాలు అందించారు.అశోకరెడ్డి తో పాటు పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

### సీఐ. భీమా నాయక్



**పెన్ పవర్ పామూరు, డిసెంబర్ 11**

లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పామూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. భీమా నాయక్ అన్నారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సీఐ. భీమ నాయక్ మాట్లాడుతూ ఈ నెల శనివారం14వా తేదీన కనిగిరి న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, న్యాయమూర్తి కె. భరత్ చంద్ర నేతృత్వంలో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తారని సీఐ. భీమా నాయక్ తెలిపారు. ఈ లోక్ అదాలత్లో పలు రకాల పాత కేసులను రాజీకి అనుకూలమైన సివిల్, క్రిమినల్, ప్రీ లిటిగేషన్ కేసులను ఇరుపార్టీల అంగీకారంతో పరిష్కరించుకోవచ్చునీ సీఐ భీమా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సర్కిల్ పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణల్లో కేసులు నమోదు చేసుకున్నవి, ఇంతవరకు పరిష్కారం కాని ఇతర కేసులను సైతం రాజీ చేసుకునేందుకు ఇదో మంచి అవకాశమన్నారు. ఎవరూ ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. స్నేహభావంతో మెలగడానికి ఈ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. దీనికోసం ఫిర్యాదుదారుడు, నేరస్తుడు ఇద్దరూ తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని స్థానిక పోలీసు స్టేషన్కి రావాల్సిందిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ ప్రజలను కోరారు.

# మీడియా పై దాడి చేయడం సిగ్గుచేటు....

## బిజెపి పట్టణ అధ్యక్షుడు అప్పిశెట్టి...!



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 11**

మీడియా పై మాజీ రాజ్యసభ సభ్యుడు సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడం సిగ్గుచేటని హేయమైన చర్యయని గిద్దలూరు బిజెపి పట్టణ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్ పేర్కొన్నారు వార్త కవరేజ్ కొరకు వచ్చిన విలేకరులపై దాడి చేయడం దుర్భాషలాడటం ఆయన అభివేకానికి నిదర్శనం అన్నారు పవిత్రమైన విద్యాసంస్థలను నడుపుతూ సొసైటీలో పెద్దమనిషిగా చలామణి అవుతున్న మోహన్ బాబు చిన్నపిల్లాడిలా సైకోలాగా విలేకరులపై భౌతిక దాడులకు పాల్పడడం ఏమిటని ఆయన ప్రశ్నించారు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతూ ఆ సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న నాలుగో స్తంభం మీడియా పై మోహన్ బాబు దాడి ప్రజలపై దాడి అని అన్నారు ఇలాంటి విధానాలు సరికాదని ఇప్పటికైనా మోహన్ బాబు మీడియా మిత్రులకు భే షరతుగా క్షమాపణ చెప్పాలన్నారు .సొసైటీలోని ప్రతి ఒక్కరు ఇలాంటి దాడులను ఖండించాలని ఒక పత్రిక మిత్రులను కాకుండా ఏ ఒక్కరిపై కూడా ఇలాంటి దాడులు సమాజంలో మంచిది కాదని అన్నారు .దాడిని బిజెపి పార్టీ పూర్తిగా ఖండిస్తుందని ఆయన పేర్కొన్నారు . ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఉదయశంకర్ పేర్కొన్నారు.

# పొదిలిలో నేడే డయల్ యువర్ డిఎం కార్యక్రమం



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 11**

పొదిలిలో గురువారం నాడు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు పొదిలి ఆర్ టి సి డిపో మేనేజర్ జే సుందర రావు తెలిపారు ఈ సందర్భంగా తమ డిపో పరిధిలోని పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి, దొనకొండ, దర్శి, కురిచేడు మండలాలకు చెందిన ప్రజలు ప్రయాణపరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా, వాటిని తమ దృష్టికి తీసుకుని రావాలని డిఎం సుందర రావు చెప్పారు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు అందువల్ల ఆయా మండలాలకు చెందిన ప్రజలు రవాణా పరంగా తమకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ, వాటిని తమ దృష్టికి తీసుకుని వస్తే, ఆయా సమస్యలను పరిష్కరించేందుకు గట్టి కృషి చేస్తామన్నారు అదేవిధంగా ఆర్టిసి సంస్థ అభివృద్ధికి కూడా అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన కోరారు తమ సెల్ నెంబర్ 9 9 5 9 2 2 5 7 0 0 కు ఫోన్ ద్వారా ప్రజలు తమతో నేరుగా మాట్లాడాలని డిపో మేనేజర్ సుందర రావు కోరారు తమ డిపో పరిధిలోని మండలాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు.

# రెవెన్యూ సదస్సులతో..

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం...





**వలేటివారిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 11**

రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం వలేటివారిపాలెం గ్రామ సచివాలయంలో రెవిన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ భూమి- మీ హక్కు డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. భూ సమస్యలతో వచ్చిన అర్జీలను సత్వరం పరిష్కారం చూపాలన్నారు. నేడు గ్రామస్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి.. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు శ్రీకారం చుట్టిం దన్నారు. 45 రోజుల పాటు జరిగే రెవెన్యూ సదస్సులకు ప్రజలు అర్జీ రూపంలో తమ సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలని తెలిపారు. భాదితులు కార్యాలయాల చుట్టూ తిరగకాకుండా అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్య ను పరిష్కరించాలని ఉద్దేశంతో మీ భూమి మీ హక్కు రెవెన్యూ సదస్సుల నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా ఫ్రీ హోల్డ్ , మ్యుటేషన్, 22ఏ, డీకేటి, రీ సర్వే, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలపై వినతులు స్వీకరించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. బాధితులు తమ సమస్యలు అర్జీ రూపంలో తెలియజేసి రసీదు పొందాలన్నారు. అధికారులు రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎం శ్రీనివాసరావు కె కుదవాన్, తహశీల్దార్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సావం సందర్భంగా మాల ధారణ స్వాములకు అన్నదానం నిర్వహించిన ఆకుపాటి





**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 11**

పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో బుధవారం టిడిపి యువ నాయకులు పట్టణ రెండవ ఎంపీటీసీ డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ , రేణుకల వివాహ మహోత్సవం సందర్భంగా అయ్యప్ప స్వాములకు, భవాని స్వాములకు, ఆంజనేయ స్వాములకు, శివమాల స్వాములకు బుధవారం శాశ్వత అన్న వితరణ కార్యక్రమంలో భాగంగా ఆకు పాటి రమణయ్య, ధర్మపత్ని రాములు ,ఆకుపాటి కిషోర్ అన్న వితరణ కార్యక్రమాన్ని అన్నపూర్ణాదేవి ఆహారశాలలో కొబ్బరికాయ కొట్టి అన్న వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం వారు ఆకుపాటి కుటుంబ సభ్యులకు స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి రమణయ్య దంపతులు, ఆకుపాటి కిషోర్ దంపతులు, ఆకుపాటి నోహిత్, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ దొడ్డ నరహరి గారి సతీమణి గారు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 11**

గిద్దలూరు శాసనసభ్యులుగా 2024 ఎన్నికల్లో ముత్తుముల అశోక్ రెడ్డి విజయంతో తమ మొక్కు తీర్చుకొనేందుకు శ్రీశైల పుణ్యక్షేత్రానికి ఆదివారం పాదయాత్ర చేపట్టిన ముత్తుముల అభిమానులు పిడతల రవితేజ , దూదేకుల దస్తగిరి లు బుధవారం నాటికీ శ్రీశైల క్షేత్ర సమీపంలో నల్లమల అటవీ ప్రాంతానికి చేరుకున్నారు. వారి పాదయాత్రకు సంఘీభావం తెలియచేస్తూ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వారితో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాదయాత్ర చేపట్టిన రవి, దస్తగిరి లకు అభినందనలు తెలిపారు. వారితో పాటు టీడీపీ నాయకులు పాల్గొని సంఘీభావం తెలియచేశారు.

# ఎద్లు బండలాగుడు పోటీలను ప్రారంభించిన

# గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

## ఒంగోలు జాతి గిత్తలను కాపాడుకోవాలి

## విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబరు11**

రాచర్ల మండలం, ఆకవీడు గ్రామంలో శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్లు బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోకరెడ్డి మాట్లాడుతూ ఎడ్లు బండ లాగుడు పోటీలు మన సంస్కృతి , సాంప్రదాయాలకు ప్రతీక యని పశు పోషణ మనజీవన విధానంలో ఒకటని ,పేర్కొన్నారు. పూర్వం ప్రతి ఇంట్లో పశువుల పెంపకం ఉండేదని కానీ నేడు ఆ విధానానికి స్వస్తి పలుకుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు . కానీ కొందరు ఔ త్సాహికులు బండను లాగే ఎడ్లను పోషిస్తున్నారు ,ఇది ఎంతో కష్టతరమైన పని యని అయినా ఈ ఎద్దులను పోషించటం సంతోషకరమైన విషయమన్నారు. ఏదయినా మన ఒంగోల్ జాతి ఎడ్లను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు . ఒంగోలు జాతి ఎడ్లు ప్రపంచ ఖ్యాతిని గడించాయన్నారు . తదనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలి

### మండల వ్యవసాయాధికారి జైను లాబ్దిన్



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 11**

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ కోరారు. బుధవారం నాడు మండలంలోని ఏలూరు, ఉప్పలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయాధికారి జైనులాబ్దిన్ ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు అనంతరం ఆయా గ్రామాల్లో రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి జైనులాబ్దిన్ ఆయా పంటల సంరక్షణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందితోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను మర్యాదపూర్వకంగా కలసిన శ్రీనివాసరెడ్డి



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 11**

మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు బుధవారం నాడు తాడేపల్లి లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శ్రీనివాసరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలుసుకుని పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు జగన్మోహన్ రెడ్డిని కలసిన వారిలో శ్రీనివాసరెడ్డి తో పాటు జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి తదితరులు కూడా ఉన్నారు


## ఆర్మీ జవాన్ మృతి బాధాకరం



**ఒంగోలు పెన్ పవర్ డిసెంబర్ 11**

దేశ సరిహద్దుల్లో,దేశ రక్షణ కొరకు రాత్రి పగలు డ్యూటీ చేస్తున్న ఆర్మీ జవాన్ మృతి బాధాకరమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు.జమ్మూలో ల్యాండ్ మైన్ పేలి ప్రాణాలు కోల్పోయిన ప్రకాశం జిల్లా కంభం మండలం,రావిపాడుకు చెందిన జవాన్ వరికుంట్ల సుబ్బయ్య మృతి పట్ల తీవ్ర దిగ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ 30 మంది తోటి జవానుల ప్రాణాలు కాపాడి జవాన్ సుబ్బయ్య వీరమరణం పొందారని,తనను తాను త్యాగం చేసుకుని తోటి జవానుల ప్రాణాలు కాపాడిన తీరు స్ఫూర్తిదాయకమని,జవాన్ సుబ్బయ్య పోరాట స్ఫూర్తికి యావత్ దేశం గర్విస్తోందని,ఆర్మీ జవాన్ సుబ్బయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.

## పోనుగుపాటి వారి నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న దారపనేని, అడుసుమల్లి



**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 11**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామస్తులు దారపనేని అంకయ్య ధర్మపత్ని కొండమ్మ దంపతుల ఏకైక కుమారుడు పృద్వి, మండలంలోని కోడిగుంపల గ్రామస్తులు పోనుగుపాటి రమణయ్య (టీచర్) ధర్మపత్ని రత్తమ్మ గార్ల కుమార్తె సాహితి ల నిశ్చితార్థ వేడుకలు కోడిగుంపల గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, అచ్చమాంబ దేవస్థానం చైర్మన్ అడుసుమల్లి నరసింహులు పాల్గొని వధువును అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోడి గుంపుల గ్రామ సర్పంచ్ పోనుగుపాటి చెన్నమ్మ, గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు పోనుగుపాటి మాల్యాద్రి, సంధి రెడ్డి మాలకొండయ్య, లక్ష్మీదేవి దంపతులు, కాకొల్లు వెంకటేశ్వర్లు, అనసూయ దంపతులు, అడుసుమల్లి నరసింహులు కొండమ్మ దంపతులు, గొడుగులూరి నరసింహులు, మాలకొండ రాయుడు, సంధి రెడ్డి బాబి, సంది రెడ్డి మాలకొండయ్య, చెంచమ్మ దంపతులు, దుద్దుకూరి యోగానంద్, దుద్దుకూరి మల్లికార్జున, గల్లా చెన్నయ్య, ఇరిగినేని ప్రసాద్, దారపనేని రాజేంద్రప్రసాద్, దారపనేని దేవరింటి కృష్ణ, పలువురు ఉపాధ్యాయులు, పోనుగుపాటి వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, ఇరిగినేని వారి కుటుంబ సభ్యులు, సంధి రెడ్డి వారి కుటుంబ సభ్యులు, భారీ సంఖ్యలో హాజరై కోడిగుంపల గ్రామంలో నిశ్చితార్థ సంబరాల్లో పాల్గొన్నారు.

## శ్రీ వల్లూరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన ఆకుపాటి



**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 11**

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వల్లూరమ్మ అమ్మవారి సేవలో టీడీపీ నాయకులు ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ సిబ్బంది మరియు దేవస్థాన అర్చకులు శేష వస్త్రాం తో ఆకుపాటి వెంకటేష్ సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రసూల్ , రామూర్తి తదితర మిత్రులు పాల్గొన్నారు.

## వాసవి స్కూల్ నందు గీతా జయంతి వేడుకలు



**మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 11**

మనిషి మనుగడకు భగవద్గీత రాచ బాటఅని వాసవి విద్యానికేతన్ డైరెక్టర్, కె రంగయ్య అన్నారు, బుధవారం పాఠశాల ఆవరణలో గీత జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పుస్తకానికి లేని జయంతి భగవద్గీత దక్కిందని, భగవద్గీత విశిష్టతను విద్యార్థులకు వివరించారు, ఈ సందర్భంగా విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలను కల్పించారు,, శ్లోకాలను పలకడం ద్వారా ఉచ్చరణ శక్తి, గ్రహణ శక్తి, కలుగుతాయని, భగవద్గీత చదవడం ద్వారా సంస్కారం విధేయత వినయం ఆలబడుతుందని విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో కే రంజిత్ కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 16న చినలాటిరిఫిలో చేపల చెరువులకు బహిరంగ వేలంపాట

### సెక్రటరీ తుళ్లూరు రవీంద్ర



**గుడ్లూరు, పెన్ పవర్, డిసెంబరు 11**

మండలంలోని చినలాటిరిపి గ్రామ సచివాలయం నందు ఈనెల 16వ తేదీన ఉదయం 11 గంటలకు చేపల చెరువులకు సంబంధించి, ఒక సంవత్సర కాలానికి చెరువులలో చేపలు వేసుకొని, పెంచి అమ్ముకొనుటకు బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగునని పంచాయతీ కార్యదర్శి తుళ్లూరు రవీంద్ర బుధవారం తెలిపారు. ఈ బహిరంగ వేలం పాట ఈవోపీఆర్డి సమక్షంలో స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో జరుగునని తెలిపారు చిన్న లాటిరిపి పంచాయతీ పరిధిలో ఉన్న నల్ల చెరువు, ఎర/ఊర చెరువులకు వేలం పాట జరుగునని ఆసక్తి గల వ్యక్తులు ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సెక్రటరీ రవీంద్ర తెలియజేశారు.

## అర్ధవీడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం







**అర్ధవీడు, పెన్ పవర్, డిసెంబర్ 11**

మండల కేంద్రమైన అర్ధవీడు వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి షేక్ . మహమ్మద్ పరిశీలించడం జరిగినది. వరి పంటలో ఉల్లి కోడు ఆనె పురుగు గమనించడం జరిగింది .వీటి నివారణకు వెంటనే పిప్రోనీల్ ఐదు కేజీలు గుళికలు ఎకరానికి లేదా కోరజన్ గుళికలు నాలుగు కేజీలు ఎకరానికి చొప్పున వేసుకోవాలి. అలాగే 4000 %లీజి% ఎకరానికి లేదా ఫ్లూ పెండ మైడ్ 50 గ్రాములు ఎకరానికి లేదా బెల్ట్ ఎక్స్ప్లుక్ట్ అనే పురుగుమందు 250 %లీజి% ఎకరానికి వంటి పురుగు మందులను మార్చి మార్చి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే పంటల భీమా ఈనెల 15వ తారీకు లోపు రైతులు ప్రీమియం చెల్లించాలని తెలియజేశారు. ఉద్యాన విస్తరణ అధికారి శేషగిరి మిరప పంటలో వచ్చే తెగులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివ, మౌనిక రైతులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల అధికారులు





**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 11**

కొమరోలు మండలంలోని 9 మైనర్ ఇరిగేషన్ చెరువుల సాగునీటి సంఘాలకు ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 11వ తేదీ బుధవారం ఎన్నికల నోటిఫికేషన్ ను ఎన్నికల అధికారులు విడుదల చేశారు .కొమరోలు మండలంలో తొమ్మిది ఎంఐ ట్యాంకులు ఉన్నాయి. వాటిలో కొమరోలు కు చెందిన పడి దప్పు చెరువు, దామెర్ల చెరువు , పుల్లారెడ్డిపల్లి కు చెందిన గో చెరువు, ఎడమకల్లు కుచెందిన కృష్ణంరాజు చెరువు ,రావి చెరువు, తాటిచెర్లకు చెందిన తాడేమ్మ వారి చెరువు ,రాజుపాలెం కు చెందిన దశ బంధం చెరువు ,రెడ్డి చర్ల కు చెందిన రెడ్డి చర్ల చెరువు ,పోసుపల్లి చెరువుల ఆయకట్టుదారుల సంఘాలకు ఈ నెల 14వ తేదీన ఎన్నికల నిర్వహించేందుకు అధికారులు ప్రభుత్వ ఆదేశాలకు లోబడి ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా ఈనెల 11వ తేదీ బుధవారం ఎన్నికల అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో నోటిఫికేషన్ను విడుదల చేశారు. కొమరోలు కు చెందిన దామెర్ల చెరువు నోటిఫికేషన్ను ఆర్డబ్ల్యూఎస్ శ్రీనివాసరావు, పడిదప్పు చెరువుకు పంచాయతీ రాజ్ ఏ ఈరయ్య, తాటిచెర్ల కు చెందిన తాడేమ్మ వారి చెరువుకు తాసిల్దార్ భాగ్యలక్ష్మి, రాజుపాలెం కు చెందిన దశ బంధం చెరువుకు అగ్రికల్చర్ ఆఫీసర్ రాజశ్రీ ,ఎడమ కళ్ళు కు చెందిన కృష్ణంరాజు చెరువుకు ఎంఈఓ 1 కే వెంకటేశ్వర్లు రావి చెరువుకు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం, పుల్లారెడ్డిపల్లి కు చెందిన గో చెరువుకు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, రెడ్డి చర్ల చెరువుకు ఈ ఓ పి ఆర్ బ్రహ్మయ్య, పోసు పల్లి చెరువుకు గిద్దలూరు ఎన్ఫోర్స్మెంట్ వై స్వాతి బుధవారం ఎన్నికల నోటిఫికేషన్లను పోలింగ్ కేంద్రాలలో విడుదల చేశారు. ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ఎన్నికల అధికారులు సిబ్బంది ఈనెల 14వ తేదీన ఎన్నికలను నిర్వహించనున్నారు .ఆ సందర్భంగా ఎన్నికల అధికారులు మాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఈనెల 14వ తేదీ ఉదయం 8 గంటల లోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నామినేషన్ పత్రాలు సమర్పించాలని వారు కోరారు. అదేరోజు నామినేషన్లు పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలు చేపట్టి ఎన్నికల ఫలితాలు కూడా అదే రోజు విడుదల చేస్తామని వారు చెప్పారు. పోలింగ్ నిర్వహణకు నియమించబడిన అధికారులు, సిబ్బంది ఈనెల 14వ తేదీ 8 గంటల లోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా సజవుగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని వారు కోరారు.

# పొలంపిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా శనగ, మిరప పంటలను పరిశీలించిన ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు







**మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 11**

మార్కాపురం మండలంలోని తిప్పాయపాలెం, చింతకుంట గ్రామాల యందు ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. తిప్పాయపాలెం గ్రామంలో మిరప, శనగ పంటలను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. మిరపలో లద్దెపురుగును గమనించి దాని నివారణకు ఒక ఎకరానికి ఇమామేక్టిన్ బెంజోయెట్ 100 గ్రాములు చొప్పున పిచికారీ చేయాలని తెలిపారు. అలానే తిప్పాయపాలెం గ్రామంలో గ్రామసభను ఏర్పాటు చేసి రబీ సీజన్ యందు పంటలు సాగుచేసిన రైతులు రైతుసేవాకేంద్రం లోని సిబ్బందిని సంప్రదించి ఈ- పంట నమోదు చేపించుకోవలని తెలిపారు. అలానే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా శనగ రూ.368, మిముములు రూ.103, మొక్కజొన్న రూ.105, ఎండు మిరప రూ.525, జొన్న రూ.60 లు ఎకరానికి రైతులు డిసెంబర్ 15 వ తారీకు లోపల వరి రూ.215, డిసెంబర్ 31 లోపల మీ సేవల ద్వారా గాని, సి.యస్.సి సెంటర్ల ద్వారా గాని బీమా చెల్లిచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పాయపాలెం, చింతకుంటగ్రామాలరైతుసేవాకేంద్రం సిబ్బంది శివ శంకర్ నాయక్, వెంకటేశ్వర్లు, ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలు

# సజావుగా సమర్ధవంతంగా నిర్వహించాలి

**కొమరోలు మండలంలోని**
**9 చెరువుల ఈనెల 14న ఎన్నికలు**
**14వ తేదీనే నామినేషన్ల ప్రక్రియ,**
**ఎన్నికలు నిర్వహణ, ఓట్ల లెక్కింపు,**
**ఎన్నికల ఫలితాలు వెల్లడి**
**ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో,**
**నిష్పక్షపాతంగా నిర్వహించాలి**
**సాధ్యమైనంత వరకు ఎన్నికలు**
**ఏకగ్రీవం అయ్యేందుకు కృషి చేయాలి**
**ఎన్నికల సిబ్బందికి నిర్వహించిన శిక్షణ తరగతులు**
**శిక్షణ తరగతులలో పాల్గొన్న**
**120 మంది అధికారులు, సిబ్బంది**
**విధి విధానాలు, ఎన్నికల నిర్వహణపై సూచనలు**
**సలహాలు ఇచ్చిన ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి**









**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 11**

కొమరోలు మండలంలోని 9 చెరువులకు ఈనెల 14వ తేదీన నిర్వహించనున్న నీటి సంఘాల ఎన్నికలను సజవుగా సమర్థవంతంగా, ప్రశాంత వాతావరణంలో పక్షపాతంగా నిర్వహించాలని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి ఎన్నికల సిబ్బందిని కోరారు. కొమరోలు మండలంలో కొమరోలు కు చెందిన పడిదప్పుచెరువు, దామెర్ల చెరువు, ఎడమ కళ్ళు చెందిన కృష్ణంరాజు చెరువు, రావి చెరువు ,తాటిచెర్ల కు చెందిన తాడేమ్మ వారి చెరువు, రాజుపాలెంలో చెందిన దశ బంధం చెరువు, పుల్లాడిపల్లి కు చెందిన గో చెరువు, రెడ్డి చర్ల కు చెందిన రెడ్డి చర్ల చెరువు పోసు పల్లి చెరువు తదితర తొమ్మిది చెరువుల సాగునీటి సంఘాలకు ఈనెల 14వ తేదీన ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది.ఆ మేరకుమండలంలోని తొమ్మిది చెరువుల సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు వివిధ శాఖలకు చెందిన అధికారులను సిబ్బందిని నియమించారు. వారికి బుధవారం కొమరోలు లోని మండల పరిషత్ సమావేశ పాలులో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆ కార్యక్రమానికి ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి అధ్యక్షత వహించగా, ఎన్నికల అధికారులుగా నియమించబడిన ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం, ఈవో పి ఆర్ డి బ్రహ్మయ్య, ఆర్డబ్ల్యుసిఏ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఏఈ ఈరయ్య, వ్యవసాయ శాఖ అధికారి రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు. వారితోపాటు విద్యాశాఖ, పంచాయతీ రాజ్ శాఖ ,విద్యుత్ శాఖ , వ్యవసాయ శాఖ విద్యుత్ శాఖ తదితర శాఖల ఉద్యోగులు గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది దాదాపు 120 మంది పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి మాట్లాడుతూ 2008- 2009 సంవత్సరంలో సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయని, ఆ తరువాత 2015లో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయన్నారు .ఆ తరువాత ఈ ఏడాది డిసెంబర్ 14న సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని ఆయన చెప్పారు. సాగునీటి సంఘాలకు ఎన్నికలను ఈనెల 14వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాలన్నారు .ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని ,ఎలాంటి ఉద్రిక్తలకు అవకాశం లేకుండా నిర్వహించాలన్నారు . పోటీ చేస్తున్న అభ్యర్థులకు నచ్చజెప్పి సాధ్యమైనంత వరకు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఎన్నికల కొరకు నియమించిన సిబ్బంది 14వ తేదీ ఉదయం 8 గంటలలోపు తప్పనిసరిగా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, సాగునీటి సంఘాలకు పోటీ చేసే అభ్యర్థులను కూడా 8 గంటల లోపు పోలింగ్ కేంద్రాలు వచ్చే విధంగా చూడాలని , వారందరూ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. 8 గంటల తర్వాత వచ్చే అభ్యర్థులను పోలింగ్ కేంద్రంలోనికి ఆహ్వానించవద్దని తెలిపారు .అదే రోజు నామినేషన్ల స్వీకరణ పోలింగ్ కౌంటింగ్ పూర్తిచేసి సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ఫలితాలను కూడా ప్రకటించాలని కోరారు, ఎన్నికల నియమావళి నిపూర్తిగా అవగాహన చేసుకుని, అందులోని నియమ నిబంధన ఆధారంగా ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా నిజాయితీగా జరిగే విధంగా చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని ఆయన కోరారు. అనంతరం కొమరోలు గ్రామ సచివాలయం 2 సర్వేయర్ సముద్రాల సోమశేఖర్ ఎన్నికల నియమ నిబంధనలను వివరిస్తూ కొమరోలు మండలంలోని 9 చెరువుల ఆయకట్టు దారుల సంఘాలకు నెల 14వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తున్నట్లుగా ఆయన చెప్పారు. తాటిచెర్ల చెరువుకు ఎన్నికల అధికారిగా తాసిల్దార్ డి. భాగ్యలక్ష్మి వ్యవహరిస్తారని ,ఎడమ కళ్ళు లోని ఒక చెరువుకు ఎంఈఓ1. కే వెంకటేశ్వర్లు ,రెండవ చెరువుకు ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం, పుల్లారెడ్డిపల్లి చెరువుకు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి ,కొమరోలు కు చెందిన ఒక చెరువుకు ఆర్డబ్ల్యు ఎస్ ఏఈ శ్రీనివాసరావు, రెండవ చెరువుకు పంచాయతీరాజ్ ఏయి ఈరయ్య , రెడ్డిచర్ల చెరువుకు ఈవో పి ఆర్ డి బ్రహ్మయ్య, పోసుపల్లి చెరువుకు గిద్దలూరు ఎన్ఫోర్స్మెంట్ డి. టి వై స్వాతి ,రాజుపాలెం చెరువుకు మండల వ్యవసాయ అధికారిని రాజశ్రీ నీ ఎన్నికల అధికారులుగా నియమించారని అని చెప్పారు .ఒక్కొక్క చెరువు పరిధిలో ఆరు టీసీలు ఉంటాయని ,ఒక్కొక్క టీసీ కి ఒక పిఓ ,ఏపీఓ ,ఎలక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ తో పాటు సిబ్బంది ఉంటారని ఆయన తెలిపారు. మండలంలోని తొమ్మిది చెరువులకు 54 మంది పీవోలు, 54 మంది ఏపీవోలు ,9 మంది ఈవోలు ,9 మంది ఏఈవోలు తోపాటు మరో 30 మంది సిబ్బంది రిజర్వులో ఉంటారని ఆయన తెలిపారు .పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లను పిఓలుగా నియమించారని, వారితోపాటు మండల విద్యాశాఖాదికారుల కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిని కూడా ఎన్నికల విధులలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకున్నారని ఆయన వివరించారు. ఈవో ,ఏఈఓ లకు ఇప్పటికే మార్కాపురంలో శిక్షణా తరగతులు నిర్వహించారని తెలిపారు .కావున సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా జరిగేందుకు ఎన్నికల అధికారులు సిబ్బంది సమన్వయంగా పనిచేసి, కొమరోలు మండలానికి, ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టారని తాసిల్దార్ భాగ్యలక్ష్మి కోరినట్లుగా సోమశేఖర్ వివరించారు.

# జాతరోయమ్మ జాతర

# శ్రీకాళహస్తిలో మిన్నంటిన జాతర సంబరం

## ప్రత్యేక అలంకారంలో ఏడుగంగల దివ్య దర్శనం



















**శ్రీ కాళహస్తి – పెన్ పవర్, డిసెంబర్ 11**

ఒకపక్క రక్తతర్పణాలు.. మరోపక్క భక్తితో అమ్మకు సమర్పించే కుంభాలు. వేపాకు మండలు చుట్టుకుని తలపై వేయికాళ్ల దుత్తలతో చెల్లించుకునే మొక్కులు.. శ్రీకాళహస్తిలో వైభవోపేతంగా జరిగిన ఏడుగంగమ్మల జాతరలోని దృశ్యాలివి. జంతు బలులు, బూతు పురాణాలు, తాగి తందనాలు, మేళతాళాలు, డప్పుల చప్పుళ్లు, కేకలు, కేరింతలు, ఈలలు, పూనకాలతో ఊగిపోయే వారు.. ఇలాంటి క్షుద్రఛాయలతో సాగిన బుధవారంనాటి ఏడు గంగమ్మల జాతర సంబరం మిన్నంటింది. ఒకేసారి ఏడుగంగమ్మలను ప్రతిష్టించి జాతర చేయడం రాష్ట్రంలో ఎక్కడా కనిపించదు. కానీ చారిత్రక అధారాల ప్రకారం 15వ శాతాబ్దం ఆరంభం నుంచి ఏడుగంగమ్మల జాతరను శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహిస్తున్నారు. అన్నిచోట్లా వేసవిలో జాతర వేడుకలు జరిగితే ఇక్కడ మాత్రం ఎక్కడాలేని విధంగా శీతాకాలంలో నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా బుధవారం నాటి ఏడు గంగమ్మల జాతర శ్రీకాళహస్తిలో మహాజనసంరంభమై హైందవ సంస్కృతిలోని గొప్పదనాన్ని నలుదిశలా చాటింది. ఏడు గంగమ్మల జాతరను పురస్కరించుకుని పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పెండ్లిమండపం వద్ద పొన్నాలమ్మ, బేరివారి మండపం వద్ద ముత్యాలమ్మ, పూసలవీధి వద్ద కావమ్మ, సన్నిధివీధి గాలిగోపురం వద్ద అంకాళమ్మ, తేరువీధి వద్ద నల్లగంగమ్మ, గాంధీవీధి వద్ద అంకమ్మ, కొత్తపేట వద్ద భువనేశ్వరిదేవి ప్రత్యేక అలంకరణలు చేసుకుని ఆయా వీధుల నుంచి ముసుగులు ధరించి వాహనాల్లో మంగళవారం అర్ధరాత్రి ఊరేగింపుగా ముత్యాలమ్మగుడి వీధిలోని ఏడు గంగమ్మల మూలస్థానం ఆలయానికి చేరుకున్నాయి. ఇక్కడ పసుపు ముద్దతో చేసిన అమ్మవారి ఉగ్రరూపానికి కుంభాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ పసుపు ముద్దను ఏడు భాగాలు చేసి వాహనాల్లోని ఏడు గంగమ్మల వద్ద ఉంచి ముసుగులు తొలగించి పూజలు చేసి కర్పూర నీరాజనాలు సమర్పించారు. అనంతరం ముసుగులు తొలగిన గంగమ్మలు భక్తులకు తమ దివ్యదర్శనం ఇస్తూ చల్లని చూపులతో వరాలు కురిపిస్తూ ఊరేగింపుగా బుధవారం తెల్లవారు జామున ఆయా వీధుల్లోని తమ స్థానాలకు చేరుకుని కొలువుదీరాయి. ఊరేగింపులో పోటేళ్లు, మేకలు, కోళ్లు బలులిచ్చి భక్తులు మొక్కలు తీర్చుకున్నారు. జంతుబలులతో వీధుల్లోని రోడ్లలో రక్తం ఏరులై పారింది. కుంభాలు వేసి, పిండి దీపాలు వెలిగించి గంగమ్మలను ప్రార్థించారు. జాతర వేడుకల్లో భాగంగా ఇదే రోజు రాత్రి బాగా పొద్దుపోయాక గంగమ్మలు తమ తమ స్థానాల నుంచి ఊరేగింపుగా ఏడుగంగమ్మల ఆలయం చేరుకున్నాయి. ఇక్కడ ఏడు గంగమ్మల వద్ద ఉంచిన పసుపు ముద్దలను ఏకం చేసి నిమజ్జనం చేశారు. దీంతో శ్రీకాళహస్తిలో జాతర సంబరం ముగిసింది.

**పురాణ ప్రాశస్త్యం :** శ్రీకాళహస్తిలో ఏడు గంగమ్మల జాతర నిర్వహణకు సంబంధించి ఓ పురాణ కథనం ప్రచారంలో ఉంది. అదేందంటే.. దక్షప్రజాపతి పిలవకపోయినా కుమార్తె అయిన పార్వతీదేవి తండ్రి నిర్వహించే యజ్ఞానికి వెళుతుంది. అక్కడ దక్షుడు శివుడిని నిందించడాన్ని భరించలేక పార్వతీదేవి యజ్ఞగుండంలో దూకి ఆత్మార్పణ చేసుకుంటుంది. ఈ విషయం తెలుసుకున్న పరమేశ్వరుడు వీరభద్రుడిని సృష్టించి దక్షుడిపై యుద్ధం చేయిస్తాడు. యజ్ఞంలో కాలిపోయిన పార్వతీదేవి శరీరాన్ని శివుడు తన భుజాలపై వేసుకుని ఉన్మాదిలా తిరుగుతుంటాడు. అప్పుడు మహావిష్ణువు సుదర్శన చక్రంతో మృతదేహాన్ని ఏడు భాగాలుగా చేస్తాడు. అవి ఏడు ప్రదేశాల్లో పడుతాయి. అప్పుడు ఆ ఏడు ప్రాంతాల్లో ఏడు శక్తులు వెలిశాయి. ఆ శక్తులే పెండ్లిమండపం వద్ద పొన్నాలమ్మ, బేరివారి మండపం వద్ద ముత్యాలమ్మ, పూసలవీధి వద్ద కావమ్మ, సన్నిధివీధి గాలిగోపురం వద్ద అంకాళమ్మ, తేరువీధి వద్ద నల్లగంగమ్మ, గాంధీవీధి వద్ద అంకమ్మ, కొత్తపేట వద్ద భువనేశ్వరిదేవిలుగా వెలిసి గ్రామ దేవతలుగా పూజలందుకుంటున్నాయి. ఇప్పటికీ అందుకు నిదర్శనంగా ఆ ఏడు ప్రాంతాల్లో తెట్టు రాళ్ళు మనకు కనిపిస్తాయి. అప్పటి నుంచి ప్రతియేటా ఏడు గంగమ్మల జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తోంది.

## కర్ణాటక రాష్ట్రప్రజలు అత్యంత గొప్ప నాయకున్ని కోల్పోయారు

### ఏపీ జనసేన నాయకురాలు చైతన్య ఆదికేశవులు

**పలమనేరు డిసెంబరు 11,(పెన్ పవర్):**

కర్ణాటక రాష్ట్రప్రజలు అత్యంత గొప్ప నాయకున్ని కోల్పోయారని ఏపీ జనసేన నాయకురాలు చైతన్య ఆదికేశవులు అన్నారు.బుధవారం కర్ణాటక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎస్. ఎమ్.కృష్ణ మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే అక్కడకు చేరుకున్న ఆమె ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మాకు అత్యంత ప్రియమైన గౌరవనీయులైన ఎస్.ఎమ్ కృష్ణ గారు,మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్,సీనియర్ కాంగ్రెస్ స్ట్రాంగ్ మాన్, బెంగుళూరు అభివృద్ధిని మార్చిన వ్యక్తి నేడు మనమధ్య లేకపోవడం జీర్ణించుకోలేక పోతున్నామన్నారు.ఆయన మనకు మాకు అందమైన జ్ఞాపకాలను మిగిల్చారని అన్నారు. జాతి ఒక రత్నాన్ని కోల్పోయిందని ఆమె అభివర్ణించారు. ఇందులో బీజేపీనాయకులు విజయేంద్ర, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యడ్యూరప్ప,అశ్వర్థ్ నారాయణ, సి.టి.రవి, ఎమ్మెల్యే రంజన, అశోక్ మరియు కుటుంబ సభ్యులతో కలిసి ఆమె హాజరయ్యారు.



## మీడియా ప్రతినిధులపై చేసిన దాడిని

# తీవ్రంగా ఖండిస్తున్నాము!

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.లక్ష్మీపతి

పలమనేరు డిసెంబరు 11,(పెన్ పవర్):

మీడియా ప్రతినిధులపై సినీనటుడు మోహన్ బాబు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పలమనేరు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.లక్ష్మీపతి అన్నారు. ప్రస్తుత సమాజంలోని అన్ని రుగ్మతలను మరియు అవినీతి అక్రమార్కుల బండారాన్ని ప్రజలకు తెలిసేలా చేసి, ఎప్పటికప్పుడు వారి ఆగడాలను చీల్చి చెండాడే గొప్ప ఆయుధం మీడియా.అటువంటి మీడియా ప్రతినిధులపై సినీనటుడు దాడి చేసిన ఘటనపై బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. ఎలాంటి అసమానతలు లేకుండా సమాజంలో జరిగే అనేక విషయాలను ప్రపంచానికి తెలియజేసే రూపమే మీడియా,వ్యక్తిగత అంశాలు ఎన్నో ఉన్నప్పటికీ వాటినన్నిటిని పక్కన పెట్టి సమాజంలో జరుగుతున్న ప్రతి ఒక్క విషయాన్ని ప్రజలకి చేరవేయడానికి నిరంతరం కృషి చేస్తున్నటువంటి మీడియా ప్రతినిధులను మాజీ రాజ్యసభ సభ్యులు, విద్యానికేతన్ సంస్థల చైర్మన్ మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వ్యక్తిగతమైన గొడవలు ఎన్ని ఉన్నప్పటికీ మీడియా ప్రతినిధులపై అలా రౌద్రంగా ప్రవర్తించి,దాడి చేయడాన్ని ఎవరూ సహించారన్నారు. సమాజంలో ఎంతటి వారైనా సరే మీడియా వారికి సముచిత గౌరవం ఇవ్వాల్సిందేనని,కావున వెంటనే మీడియా మిత్రులకు మోహన్ బాబు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని, మీడియా ప్రతినిధుల పట్ల బాధ్యతగా నడచుకోవాలని, వారందరికీ సముచిత గౌరవం ఇవ్వాలని బార్ అసోసియేషన్ సభ్యులు కోరారు.

# రాళ్లపాడు ప్రాజెక్ట్ గేట్ మరమ్మత్తులను పరిశీలించిన ఎమ్మెల్యేలు ఇంటూరి, కాకర్ల

### రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు -ఎమ్మెల్యేలు ఇంటూరి, కాకర్ల





**లింగసముద్రం పెన్ పవర్, డిసెంబర్ 11**

మండలంలోని రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ నీరు విడుదల చేసే గేటు దెబ్బతిని మరమ్మత్తులు ను గత అర్ధరాత్రి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పరిశీలించి అధికారులకు, గేటు రిపేరు చేసే సిబ్బందికి పలు సూచనలు చేశారు. మరలా బుధవారం ఉదయం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తో కలిసి మరోసారి ప్రాజెక్టు గేటు మరమ్మత్తు పనులను పరిశీలించారు. ప్రాజెక్ట్ లోని మిగతా గేట్లు పనితీరును వివరాలను అధికారులు అడిగి ఎమ్మెల్యేలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ఇద్దరు అధికారులతో మాట్లాడి పనుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. గేటు మరమ్మత్తులు చేయడంలో నిపుణులు భాషా తో పాటు వారి సిబ్బందితో మాట్లాడారు. గేటు మరమ్మత్తులను త్వరగా పూర్తి చేసే విధంగా చూడాలని బాషా కు సూచించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వద్దకు చేరుకున్న రైతులతో మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ లో పుష్కలంగా పొలాలు నీరు విడుదల చేస్తామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , కాకర్ల సురేష్ రైతులకు భరోసా ఇచ్చారు.

## ఆర్మీ జవాన్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కోటపాటి



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం డిసెంబర్ 11:**

జమ్మూలో ల్యాండ్ మైన్ పేలి ప్రాణాలు కోల్పోయిన ప్రకాశం జిల్లా రావిపాడుకు చెందిన జవాన్ వరికుంట్ల సుబ్బయ్య. ఆర్మీ జవాన్ వెంకట సుబ్బయ్య మృతి బాధాకరం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు అన్నారు. 30 మంది తోటి జవానుల ప్రాణాలు కాపాడి సుబ్బయ్య వీరమరణం పొందారు అని అన్నారు. తనను తాను త్యాగం చేసుకుని తోటి జవానుల కాపాడిన తీరు స్ఫూర్తిదాయకం అని తెలిపారు. సుబ్బయ్య పోరాట స్ఫూర్తికి యావత్ దేశం గర్విస్తోంది అని అన్నారు.సుబ్బయ్య కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేస్తూ సుబ్బయ్య ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్ధిస్తున్నట్లు కోటపాటి జనార్ధన్ రావు తెలిపారు.

## పాత్రికేయులపై దాడిని ఖండించిన కందుకూరు జర్నలిస్ట్ అసోసియేషన్





**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 11**

టీవీ9 ప్రతినిధి రంజిత్ న్యూస్ కవరేజ్ చేస్తుండగా సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడి హేయమైన చర్యగా కందుకూరు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తీవ్రంగా అభివర్ణించారు. ఇటువంటి చర్యలు జర్నలిస్ట్ లకు కొత్తేమి కాదని దాడులకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. గతంలో కూడా అనేక పత్రికలు మీడియా చానళ్ళు పై దాడులు జరిగాయాని సమాజానికి మేలుచేసే ప్రక్రియలో ప్రజలను చైతన్య పరిచేందుకు నిరంతరం కృషి చేసే పత్రికేయులపై దాడులను అరికట్టే%ళి%దుకు జర్నలిస్ట్ ల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపి కొత్త చట్టం తీసుకురావాలని కోరారు. మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలని కందుకూరులోని సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కందుకూరు డివైఎస్పి సిహెచ్ వి బాలసుబ్రమణ్యం కు వినతి పత్రం అందించారు.

## నిందితుడికి జీవిత ఖైదు

### జరిమానా విధించన ఒంగోలు పిడిజె కోర్ట్

### సిబ్బందిని అభినందించిన ఎస్పీ

**ఒంగోలు పెన్ పవర్ డిసెంబర్ 11**

మహిళను హత్య చేసిన కేసులో నిందితుడికి ఒంగోలు పీడీజే కోర్టు జీవిత ఖైదు జరిమానా విధించారు. చీమకుర్తి మండలం, గాడిపర్తివారిపాలెం గ్రామానికి చెందిన నాగులూరి యాకోబు అనే వ్యక్తి చీమకుర్తికి చెందిన మద్యాన్నపు లక్ష్మి అనే మహిళతో ఒక సంవత్సరం నుండి సన్నిహితంగా ఉంటూ మద్యం సేవించి తరచూ ఆమెతో గొడవపడుతూ 22.2.2020తేదీన రాత్రి అనుమానంతో ఆమె తలపై కర్రతో కొట్టడంతో తలకు రక్త గాయమై మృతిచెందిన ఘటనపై చీమకుర్తి పి.ఎస్.లో కేసు నంబర్35/2020 యూఎస్ 302 ఐపీసీ ప్రకారం కేసు నమోదు చేయగా అప్పటి ఒంగోలు రూరల్ సీఐ పి. సుబ్బారావు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితుడుని అరెస్టు చేసి రిమాండుకు పంపించి,కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసారు. అనంతరం పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్ వసుంధర ప్రాసిక్యూషన్ తరుపున వాదించారని. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్ట్ లో సమయానుసారం హాజరు పరుస్తూ ప్రకాశం జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితుడుపై నేరనిరూపణ చేసినందున తేది 11.12.2024 న ఒంగోలు పిడిజె కోర్ట్ జడ్జి ఏ భారతి నిందితునికి జీవిత ఖైదు తో పాటు 5000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్ట్ లో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి ఒంగోలు రూరల్ సీఐ పి. సుబ్బారావు,చీమకుర్తీ ఏఎస్ఐ ఎం వీరాస్వామి ,కోర్టు లైజన్ హెడ్ కానిస్టేబుల్ వి రాఘవరావు లను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

# కార్తీక దీపం దర్శనం సులభతరం

### అరుణాచలం వెళ్లే భక్తులకు పలు సూచనలు -13 పార్కింగ్ స్థలాలు ఏర్పాటు

### ఉచిత ప్రైవేటు ప్రభుత్వ బస్సులు -జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్




**ఒంగోలు పెన్ పవర్ డిసెంబర్ 11**

కార్తీక మహాదీపం ఉత్సవములో మహాదీపాన్ని దర్శించుకొనుటకు తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్ నుండి అధిక సంఖ్యలో ప్రజలు వెళ్తున్న నేపథ్యంలో ఏపీ నుండి తిరువణ్ణామలై వైపు వెళ్లే భక్తుల తరలింపును సులభతరం చేయడానికి తమిళనాడు ప్రభుత్వం వివరణాత్మక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ప్రజలకు ప్రకాశం జిల్లా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పత్రికా ప్రకటన ద్వారా పలు సూచనలు తెలిపారు. తమిళనాడులోని తిరువణ్ణామలైలోని అరుణా చలేశ్వర దేవాలయంలో నిర్వహించబడుతున్న మహా దీప ఉత్సవాలలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కేటాయించిన ప్రాంతాల్లో తాత్కాలిక బస్టాండ్లు ఏర్పాటు చేశారన్నారు. తిరుపతి,చిత్తూరు రూట్ల నుంచి వెల్లూరు మార్గం మీదుగా తిరువణ్ణామలైకి వచ్చే ఏపీఆర్టీసీ బస్సుల కోసం తిరువణ్ణామలై బైపాస్ రోడ్డు వద్ద దీపం నగర్ జంక్షన్ సమీపంలో తాయ్ ముగాంబిక నగర్,ఏకేఎస్ నగర్ వద్ద ప్రత్యేక తాత్కాలిక బస్ స్టాండ్‌లు ఏర్పాటు చేశారని,కార్లు కోసం వేలూరు రోడ్డులో 13 కార్ పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారన్నారు. గురువారం ఉదయం 7గంటల నుండి వెంగిక్కల్ థెంద్రాల్ నగర్ దాటి తిరువణ్ణామలై పట్టణంలోకి ఎటువంటి కార్లకు అనుమతి లేదని,ఈ విషయాన్నీ భక్తులు గమించాలని సూచించారు.ఈ బస్ స్టాండ్‌లు,కార్ పార్కింగ్‌లకు మార్గనిర్దేశం కోసం భక్తులు తిరువణ్ణామలై జిల్లా పోలీస్ హెల్ప్‌లైన్ నెం.9363622330కి హాలో అని వాట్సప్ సందేశాన్ని పంపితే అక్కడికి చేరుకొనుటకు మీ మొబైల్ కు గూగుల్ మ్యాప్ లింక్ ద్వారా మార్గదర్శకత్వం అందించబడుతుందన్నారు. భక్తులు ఈ తాత్కాలిక బస్టాండ్‌లు,కార్ పార్కింగ్ ప్రాంతాల నుండి తిరువణ్ణామలై టౌన్ వరకు వెళ్ళుటకు ఉచిత, ప్రైవేట్,ప్రభుత్వ షటిల్ బస్సులు క్రమ వ్యవధిలో నడపబడతాయని తెలిపారు.భక్తులు తమ వాహనాలను రోడ్డు పక్కన పార్క్ చేయరాదు.నిర్ణీత పార్కింగ్ స్థలాల్లో మాత్రమే పార్కింగ్ చెయ్యాలి.భక్తులు క్యూ విధానాన్ని అనుసరించి ఆలయ అధికారులకు సహకరించాలి.భక్తులు దేవాలయాల గోపురాల ముందు(గిరి ప్రదక్షణ) గిరివలం మార్గంలో ఎక్కడా కర్పూరం వెలిగించడం చేయరాదు.భక్తులు తమ మొబైల్ ఫోన్లు, ఆభరణాలు విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలి అపరిచితులకు ఇవ్వరాదు.ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినట్లయితే, వెంటనే (గిరి ప్రదక్షణ) గిరివాలం మార్గంలో అందుబాటులో ఉన్న పోలీసులకు తెలియ చేయాలని,ఏదైనా సహాయం కొరకు భక్తులు మీ ఐ హెల్ప్ యు బూత్ సమీపంలోని పోలీసులను సంప్రదించవచ్చున్నారు. గురువారం ఉదయం7 గంటల నుండి ఆదివారం సాయంత్రం6 గంటల వరకు తిరువణ్ణామలై టౌన్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నంబర్:04175-222303,అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయ నెంబర్:9498100431, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్:9159616263అత్యవసర డయల్ 100 ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు.గిరి ప్రదక్షణ,గిరివాలం మార్గంలో ఉన్న నీటి వనరులలోకి భక్తులు వెళ్లరాదు.భక్తులు తమ పాదరక్షలను నాలుగు గోపురాల దగ్గర గిరి ప్రదక్షణ,గిరివాళం మార్గంలో ఎక్కడా ఉంచరాదు.పాదరక్షలు భద్రపరిచే కేంద్రాలు వద్ద ఉంచాలి.గిరివాలం మార్గంలో తాత్కాలిక దుకాణాలు, తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటు చేయడం గ్యాస్ సిలిండర్లను ఉపయోగించి వంట చేయడం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు.అనుమతి లేకుండా అటవీ ప్రాంతాల్లోకి ప్రవేశించడం,కొండ ఎక్కడానికి ప్రయత్నించడం నేరం. అటువంటి వ్యక్తులపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే సమీపంలోని వైద్య శిబిరాల నుండి వైద్య సహాయం పొందవచ్చన్నారు.ఈ మహా దీపోత్సవనికి వివిధ రాష్ట్రాలు నుంచి వచ్చే భక్తులు పై సూచనలు సలహాలను పాటిస్తూ తిరువణ్ణామలై జిల్లా పోలీస్ అధికారులకు సహాయ సహకారాలను అందించాలని కోరినారు.

## మంచు మోహన్ బాబు, విష్ణులపై చర్యలు తీసుకోవాలి

### జర్నలిస్టులపై దాడులు చేస్తే సహించం

### ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యుడు -కొలకలూరి విజయ్



**ఒంగోలు పెన్ పవర్ డిసెంబర్ 11**

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదిలా పనిచేస్తున్న జర్నలిస్టులకు నేడు రక్షణ కరువైందని,జర్నలిస్టులపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యుడు కొలకలూరి విజయ్ డిమాండ్ చేశారు. బుధవారం నాగులుప్పలపాడు మండల జర్నలిస్టులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విలేఖరులు మాట్లాడుతూ విలేకర్ల వృత్తిలో జీవనం సాగిస్తూ, సమాజంలో గౌరవప్రదంగా జీవిస్తున్నామని,మా వృత్తిలో భాగంగా మేము అనేక చోట్లకు వార్తల కవరేజీకి వెళుతుంటామన్నారు. ఈ క్రమంలో మా తోటి జర్నలిస్టు హైదరబాద్ లోని మంచు మోహన్ బాబు నివాసం వద్ద, తిరుపతి సమీపంలోని వారి కళాశాల వద్దకు వెళ్లిన మీడియా ప్రతినిధులపై, మోహన్ బాబు ఆయన అనుచరులు దాడిచేసి తీవ్రంగా గాయపరచటం దుర్మార్గపు చర్యని,మోహన్ బాబు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తోటి జర్నలిస్టులుగా ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని జర్నలిస్టులపై భౌతిక దాడి చేసిన మంచు మోహన్ బాబుపై ఆయన అనుచరులుపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.ఈ కార్యక్రమంలో కొలకలూరి విజయ్ తో పాటు, వార్త విలేఖరి రాజశేఖర్, ప్రజాశక్తి ఆంజనేయులు, (జ్యోతి) సీనియర్ జర్నలిస్ట్ శ్రీహరి,ఆంధ్రప్రభ గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో యువతకు శిక్షణ యూత్ లీడర్

### షిప్ ట్రైనింగ్ ప్రోగ్రాం -16 నుండి 22 వరకు శిక్షణ

### ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫ్యాకల్టీ శిక్షణ ఇస్తారు



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 11**

ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని మానసగంగా ఆశ్రమం మియా ఖాన్ గడ్డ బస్ స్టాప్ శంకర్ పల్లి రోడ్ హైదరాబాద్ నందు యువతకు శిక్షణ యూత్ లీడర్ షిప్ ట్రైనింగ్ ప్రోగ్రాం (వై ఎల్ టి పి) ఏడు రోజులు ఉపాధి అవకాశాల కోసం శిక్షణ ఏర్పాటు చేశామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 16 నుండి 22 వరకు శిక్షణ ఉంటుందన్నారు సీనియర్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫ్యాకల్టీ శిక్షణ ఇస్తారన్నారు. ఈ శిక్షణలో పాల్గొనాలనుకునేవారు ముందుగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు 50 మందికి మాత్రమే అవకాశం ఉందన్నారు ముందుగా ఎవరు రిజిస్ట్రేషన్ చేసుకుంటే వారికి మాత్రమే అవకాశం కల్పిస్తారన్నారు 18 నుండి 35 సంవత్సరాల లోపల యువతకు మాత్రమే శిక్షణ ఉంటుందన్నారు శిక్షణ అనంతరం వారి బతుకుదెరువు కోసం ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆశ్రమం బెంగళూరు నందు వేరు వేరు శిక్షణలు కూడా ఉంటాయన్నారు 15 సాయంత్రం చేరుకోవాలన్నారు రిజిస్టేషన్ కొరకు లింక్ వివరాలకు 9441932390-7306544449 నెంబర్లను కలవాలన్నారు.

## బెల్ట్ షాపుపై దాడులు నిర్వహించిన కంభం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్

### *8 క్వార్టర్ బాటిళ్లు సీజ్.. ఒకరు అరెస్టు*

**అర్ధవీడు, పెన్ పవర్, డిశంబర్ 12**


ప్రకాశం జిల్లా అర్ధవీడు గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి వారి సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అల్లూరమ్మ (పాపినేని పల్లి గ్రామం) అనే మహిళను అదుపులోకి తీసుకుని ఆమె వద్ద నుండి 8 క్వార్టర్ (180 ఎంఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

పెన్ పవర్
నెల్లూరు। తిరుపతి। చిత్తూరు

## ఏడు గంగమ్మల సేవలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి





**శ్రీ కాళహస్తి – పెన్ పవర్, డిసెంబర్ 11**

శ్రీకాళహస్తిలో వైభవోపేతంగా జరిగిన ఏడుగంగమ్మల జాతర. బుధవారం నాటి ఏడు గంగమ్మల జాతర శ్రీకాళహస్తిలో మహాజనసంరంభమై హైందవ సంస్కృతిలోని గొప్పదనాన్ని నలుదిశలా చాటింది. ఏడు గంగమ్మల జాతరను పురస్కరించుకుని పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. స్థానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు ఏడు గంగమ్మలను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు పటిష్ఠమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారని తెలిపారు. జాతరలో ఎటువంటి అవంచినయ ఘటనలు జరగకుండా భద్రతా కలిపించిన పోలీసు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రంగినేని చెంచయ్య నాయుడు,పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్, కన్నలి ప్రతాప్ రెడ్డి, ఏడు గంగమ్మల కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

## బంగ్లాదేశ్ ఉదంతంలో పౌరు సమాజం స్పందించాలి

### బీజేపీ అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్

**కావలి పెన్ పవర్ డిసెంబర్ 11**

బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అరాచకాలుకి వ్యతిరేకంగా యావత్ భారత్ సమాజం స్పందించాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్. డి విల్సన్ అన్నారు. బుధవారం కావలి జర్నలిస్ట్ క్లబ్ లో జరిగిన పాత్రికేయ సమావేశం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అంచె పాక కమల,బీజేపీ కావలి నియోజకవర్గం కన్వీనర్ సీవీసి సత్యం, బీజేపీ పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్, సవింద్ర తదితరులతో కలిసి మాట్లాడారు. నోబిల్ బహుమతి పొందిన ప్రస్తుత బంగ్లా దేశ్ అధ్యక్షులు యానస్ బంగ్లా దురాగతాలకు కారణమన్నారు. ఇప్పటికే అరెస్ట్ చేసిన బంగ్లాదేశ్ హిందువులను విడుదల చెయ్యాలి అన్నారు. లక్షల మంది బంగ్లాదేశ్ హిందువుల మీద అరాచకాలు జరుగుతుంటే భారత్ లోని కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు పెదవి విప్పడం లేదన్నారు. బంగ్లాదేశ్ లో హిందువులు మతం మారాలని తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తున్నారని, ఒకవేళ ఇక్కడే ఉండాలంటే పన్నులు కట్టాలని (జిజియా పన్నుల తరహా లో )వత్తిడి చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు అక్కడ హిందువులు ఆస్తులు అమ్ముకొని బయటికి రావాలన్నా రాలేని పరిస్థితిలోకి నెట్టి వేయబడ్డారని విల్సన్ తెలిపారు. బంగ్లాదేశ్ లో సెక్యులర్ రాజ్యాంగలో ఉన్నప్పటికీ ధమన కాండ జరుగుతుందన్నారు.




మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి జషీయుద్దీన్ ఇది మా దేశ అంతర్గత విషయం అని అనడం దుర్మార్గం అని అన్నారు. మానవ హక్కులు అక్కడ ధ్వంసం అవుతా ఉంటేప్రశ్నించలేకపోవడం దారుణం అన్నారు. బంగ్లా హిందువులకు భారత్ సమాజం అండగా ఉంటుందన్నారు. బంగ్లాలోని హిందువులకు మద్దతుగా మాట్లాడుతున్న ఇస్కాన్ సంస్థ బాధ్యులు చిన్మ య్ ని అరెస్ట్ చేయడాన్ని విల్సన్ తీవ్రంగా ఖండించారు. బంగ్లాలోని జమైతే ఇస్లామీ తీవ్రవాదులు, బి ఎన్ పి పార్టీ కార్యకర్తలు క్రూరంగా వ్యవహరిస్తున్నారన్నారు.

## త్రాగునీటి ట్యాంక్ నిరుపయోగం ఆపై నిర్లక్ష్యం?

**పలమనేరు డిసెంబరు 11, (పెన్ పవర్)**

గంగవరం మండలం లోని తాళ్లపల్లె పంచాయతీ తమ్మిరెడ్డిపల్లె గ్రామంలో గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు నిర్మించిన త్రాగునీటి ట్యాంకు నేడు పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిరుపయోగంగా మారింది. దానికి తోడు దానికి నిర్మించిన మెట్లు కూడా లేకుండా పోయింది.దీంతో ట్యాంక్ పరిస్థితిని చూసేందుకు వీలు లేకుండా ఉండడంతో దానిపై తీగలు అల్లుకొని భయంకరంగా దర్శనమిస్తోంది.గ్రామస్తుల సమాచారం మేరకు వివరాలిలా.. దాదాపు పది సంవత్సరాల క్రితమే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మా నీరు పథకములో భాగంగా గ్రామంలో త్రాగునీటి ట్యాంక్ నిర్మించారు.అలాగే నీటి సరఫరాకు పైప్ లైన్ కూడా కొంత వేసినా ఆ తరువాత వచ్చిన పాలకులు దానిని పట్టించుకోకుండా వదిలివేశారు.ఇప్పుడు గ్రామంలో సింటెక్ ట్యాంక్ ద్వారా నీరు అందిస్తున్నారని,వాటిని సరిగా శుభ్రం చేయకపోవడంతో ఇక తప్పదని నీటి క్యాన్లను కొనుక్కొని త్రాగుతున్నామని అన్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మిని వివరణ కోరగా ...ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థకు చేరింది కాబట్టి వాడడం లేదని,దీనిపై ఉన్నతాధికారులకు వివరించి తదుపరి చర్యలు తీసుకొంటామని ఆమె అన్నారు.



## ఉన్నతమైన విద్యా ప్రమాణాలే ప్రధానం

### కడప విద్యాశాఖ ఆర్.జె.డి. శామ్యూల్









**శ్రీ కాళహస్తి – పెన్ పవర్, డిసెంబర్ 11**

శ్రీకాళహస్తి మండలం ఊరందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఈరోజు ఆర్జెడి శామ్యూల్ అకస్మికంగా తనిఖీ చేశారు. సమ్మేటివ్ 1 పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షలను చాలా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్టు ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి ని ప్రశంసించారు. పరీక్షలను ఇలా పకడ్బందీగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచనలు అందించారు. అదేవిధంగా అన్ని రికార్డులను తనిఖీ చేశారు. సంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమావేశ నిర్వహణపై సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును పరిశీలించారు. వంటశాలను తనిఖీ చేశారు. ఇలా ప్రతి అంశాన్ని తనిఖీ చేసి చాలా ఆనందాన్ని, సంతృప్తిని వ్యక్తం చేసి అందరినీ మెచ్చుకొని వెళ్లారు. పాఠశాలలో ఇటీవల ఏర్పాటు చేసినా మాదిరి రాజ్యాంగ పరిషత్ ను పరిశీలించారు పాఠశాల రాజ్యాంగాన్ని పరిశీలించి అభినందించారు. పాఠశాలలో అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని సంబంధించినటువంటి రికార్డులను పరిశీలించారు. ఊరందూరు ఉన్నత పాఠశాలలో ప్రతి కార్యక్రమాన్ని చక్కగా నిర్వహిస్తున్నట్లు కితాబునిచ్చారు. ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి గారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కూనాటి సురేష్ ను వారి పనితీరును ప్రశంసించారు. ఇలాగే కొనసాగించాలని, విద్యా ప్రమాణాలు మెరుగుకు కృషి చేయాలని, పరీక్షలలో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా చాలా ఉన్నతమైనటువంటి విలువలను పాటించాలని, విద్యార్థులలో క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్యా ప్రమాణాలను పెంపొందించాలని తెలియజేశారు. ఉపాధ్యాయులు మల్లికార్జున, రమేష్ బాబు, రజియా, మురళి, శాంతి పనితీరును ప్రశంసించి సంతృప్తి వ్యక్తం చేశారు. కొసమెరుపు పాఠశాల మరియు తరగతి గదులను పరిశీలించి ముగ్దుడై వారితో సెల్ఫీలు కూడా తీసుకోవడం జరిగింది.




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కావలి పెన్ పవర్ డిసెంబర్ 11**



నిరంతరం ప్రజల కోసం పరితపించే వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆయన సహకారంతో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్రం ముందుకు సాగుతుందని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. బుధవారం కావలి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని 12 మంది లబ్ధిదారులకు సంబంధించిన రూ.10,77,188 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 6 నెలలుగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రైవేటు వ్యక్తుల ఆస్తులు అన్యాక్రాంత మయ్యాయని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొని వచ్చి ప్రజల ఆస్తులను కాజేయాలని చూసారన్నారు. రీ సర్వే పేరుతో ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులే ప్రజల ముందుకు వచ్చేలా ఈనెల 6వ తేదీ నుండి వచ్చేనెల 8వ తేదీ వరకు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని, గ్రామస్తులు తమ సమస్యలను అర్జీ రూపంలో ఇచ్చినట్లయితే 45 రోజులలో వాటికి పరిష్కారం లభిస్తుందని తెలిపారు. చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వంలో మన సమస్యలను మన ముంగిటే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కావలి నియోజక వర్గానికి చెందిన బీద మస్తాన్ రావు టిడిపిలో చేరటం, రాజ్యసభ ఎంపీగా నామినేషన్ వేయడం జరిగిందని, ఆయన రాకను స్వాగతిస్తున్నామని, మంచి వ్యక్తి సేవ చేయడానికి వస్తున్నందుకు అభినందిస్తున్నానని తెలిపారు. రైతుల ఇబ్బందులు తొలగాలన్నా, సాగునీటి కష్టాలు తీరాలన్నా, 14వ తేదీ జరగబోయే సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం వాటర్ మానేజ్మెంట్ పై సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అందుకే సోమశిల లో సమృద్ధిగా నీరు ఉందని, రెండు పంటలు కూడా పండించుకునే ఆస్కారం ఉందని అన్నారు. కావలి నియోజకవర్గం లో ప్రతి ఒక్క ఎకరాకు నీరు అందించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చేపడుతున్న సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని, పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సభ్యత్వం చేసుకొనేలా చూడాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డు పార్టీ శ్రేణులకు ఒక వరం లాంటిదని, అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి అండగా ఉండాలని, పేదలు వైద్యం చేయించుకున్న తరువాత వారికి సహాయం చేయాలనే తలంపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పలువురు అనారోగ్య బాధితులకు సహాయం చేస్తున్నారని తెలిపారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతున్నానని, ప్రతి ఒక్కరు అండగా నిలిచి కావలిని కనకపట్నం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు బీద గిరిధర్, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, కావలి రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, చిలకపాటి వెంకటేశ్వర్లు, రమేష్ రెడ్డి, ఉప్పు వెంకట స్వామి, చిలకపాటి శ్రీనివాసులు, ఉప్పాల వెంకయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ ను కలిసిన జడ్పిటిసిలు, ఎంపీపీలు

**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 11**

ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి సంఘీభావం తెలియజేశారు. తాడేపల్లి లో జరిగిన ప్రజా ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్ని జగన్మోహన రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని పేరుపేరునా జగన్మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. జగన్మోహన్ రెడ్డిని కలిసిన వారిలో మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్, వలేటివారిపాలెం జడ్పిటిసి ఇంటూరి భారతి,



జడ్పిటిసి ప్రతినిధి ఇంటూరి.హరిబాబు, వలేటివారిపాలెం ఎంపీపీ పొనుగోటి మౌనిక ఎంపీపీ ప్రతినిధి పొనుగోటి మహేష్ ,కందుకూరు జడ్పిటిసి ప్రతినిధి తొట్టెంపూడి శ్రీనివాసులు, కందుకూరు ఎంపీపీ ఇంటూరి సుశీల, ఎంపీపీ ప్రతినిధి ఇంటూరి మాధవరావు, లింగసముద్రం ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, గుడ్లూరు ఎంపీపీ పులి రమేష్, ఉలవపాడు ఎంపీపీ వాయల మస్తానమ్మ, ఉలవపాడు జడ్పిటిసి చేవూరి అరుణ, వైసిపి నాయకులు గణేషం గంగిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు మృతి సంతాపాన్ని తెలిపిన : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ డిసెంబర్ 11:**

పట్టణంలోని, సుగాలి కాలనీలోని 34 వార్డుకి చెందిన , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొడావతూ కేశవ నాయక్ అకాల మృతి విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సుగాలి కాలనీలోని వారి నివాసానికి వచ్చి సంతాపాన్ని తెలియజేస్తూ, మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.వారి వెంట, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తోట రాజా రమేష్ ,చిన్న నాయక్ మోతి తదితరులు ఉన్నారు.


## రోడ్డు ప్రమాద మృతునికి ఆమంచి ఆర్థిక సాయం




**వేటపాలెం,పెన్ పవర్,డిసెంబర్ 11**

వేటపాలెం మండలం పొట్టి సుబ్బయ్య పాలెం సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన యర్రవరపు కళ్యాణ్ కుటుంబానికి చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ బుధవారం 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మనోజ్ కుటుంబానికి ఆయన 50వేల రూపాయలు ఇచ్చారు.భవిష్యత్తులో కూడా ఆయా కుటుంబాలకు తాను అండగా ఉంటానని ఆమంచి భరోసా ఇచ్చారు.

## ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి మృతి





**వేటపాలెం ,పెన్ పవర్ , డిసెంబర్ 11**

మూత్ర విసర్జనకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి రమేష్ అనే మగ్గం కార్మికుడు మృతి చెందిన ఘటన వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ రామానగర్ లో మంగళవారం అర్ధరాత్రి జరిగింది.అతను నీటి కుంటలో పడిపోవడం చూసి కుమారుడు చుట్టుపక్కల వారిని పిలవగా అందరూ కలిసి రమేశ్ ను బయటకు తీసి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు.అయితే అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఎస్సై వెంకటేశ్వర్లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# మల్బరీ సాగుపై రైతులు దృష్టి సారించాలి

- సెరికల్చర్ ఉమ్మడిజిల్లా అధికారి సుజయ్ కుమార్
- కొమ్మలపాడులో సెరికల్చర్ సాగు విధానాలపై అవగాహన
- మండలంలో 30 ఎకరాలు మలబరి సాగు




**పెన్ పవర్, డిసెంబర్ 11, అద్దంకి**

మల్బరీ సాగు పై రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని, సరికల్చర్ పై రైతులు దృష్టి సారించాలని సెరికల్చర్ జిల్లా అధికారి సుజయ్ కుమార్ అన్నారు. నియోజకవర్గంలోని సంతమాగులూరు. మండలం కొమ్మలపాడు గ్రామంలో రైతు సేవ కేంద్రం నందు మల్బరీ సాగు విధానంపై నూతన రైతులకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సెరికల్చర్ ఆఫీసర్ పి. సుజయ్ కుమార్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్బరీ సాగుతో ఎకరానికి ఎక్కువ ఆదాయం వస్తుందని తెలిపారు .మల్బరీ సాగుపై మక్కువ చూపాలని,పట్టు పురుగుల పెంపకంలో షెడ్ నిర్మాణం, మల్బరీ తోటల పెంపకంపై అవగాహన, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలు గురించి ఆయన రైతులకు సూచనలు అందించారు . అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా కూడా సెరికల్చర్ సాగు రాయితీ లభిస్తుందన్నారు .పట్టుకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని, ఎలాంటి దళారి వ్యవస్థలు లేని పట్టు పరిశ్రమ సాగు రైతుకు లాభదాయకమని అన్నారు. సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో సుమారుగా ముప్పై ఎకరాలకు పైగా సెరికల్చర్ సాగవుతుందని తెలిపారు. అలాగే మల్బరీ సాగు చేయాలో,ఎలా సాగు చేసినట్లుయితే రైతుకు మంచి లాభదాయకంగా ఉంటుంది అనే విషయాలకు సంబంధించి సైంటిస్ట్ ఇబ్రహీం భాష ఛాయాచిత్రం ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ శివ నాగి రెడ్డి, వి ఎస్ ఏ ప్రసన్న,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ కార్యక్రమం....



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 11**

యడ్లపాడు మండలంలో జరుగుతున్న సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ పై మండల స్థాయి శిక్షణలో భాగంగా రెండవ రోజు

1. పచ్చదనం- పరిశుభ్రత కలిగిన గ్రామండ2. స్వయం సమృద్ధిగా మౌలిక సదుపాయములు కలిగిన గ్రామం
3. సామాజిక న్యాయము మరియు భద్రత కలిగిన గ్రామం
4. సుపరిపాలన కలిగిన గ్రామండ
5. మహిళా స్నేహపూర్వక గ్రామము మొదలగు అంశములపై శిక్షణ ఇవ్వడం జరిగినది.మొదటి బ్యాచ్ కి రెండు రోజుల శిక్షణ నేటి తో శిక్షణ ముగిసినది. ఈ శిక్షణలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరియు అందరు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. 12 మరియు 13 తేదీలలో రెండవ బ్యాచ్ కి శిక్షణ కార్యక్రమం జరుపబడుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి హేమలతా దేవి తెలియజేశారు.

## చీరాల ప్రజల క్షేమం కోరుతూ, ఎమ్మెల్యే, ఆయన తనయుల ప్రత్యేక పూజలు




**చీరాల, డిసెంబర్ 11, పెన్ పవర్**

చీరాల మండలం బుర్ల వారి పాలెం గ్రామం నం దు, అయ్యప్ప స్వామి ఇరు ముడి కార్యక్రమంలో, చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య, తన తనయు లు టిడిపి యువ నేత గౌరీ అ మర్నాథ్, తెలుగు దేశం పార్టీ చీరాల నియోజక వర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ లతో కలిసి పాల్గొని, ప్ర త్యేక పూజలు నిర్వహించారు. తొలుత కార్యక్రమ నిర్వాహకు లు వీరికి, సాదర స్వాగతం ప లికి, ఘనంగా సన్మానించారు. ఎల్లవేళలా అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలు, చీరాల నియోజక వర్గ ప్రజలందరిపై ఉండాలని,ఎమ్మెల్యే, ఆయన తనయులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యక ర్తలు, పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో గ్రామ స్తులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవం వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య,ఏపీ టూరిజం చైర్మన్ బాలాజీ






**చీరాల, డిసెంబర్ 11, పెన్ పవర్**

చీరాల పట్టణంలో తాన్య షాపింగ్ మాల్,యాదవ పాలెం లో న్యూ బృందావన్ చాయ్ క్లబ్ లను, చీరాల శాస న సభ్యులు మద్దులూరి మాల కొండయ్య, ఏపీ టూరిజం చైర్మ న్ నూకసాని బాలాజీ యాదవ్ తోకలిసి ప్రారంభించారు.ప్రారం భోత్సవ వేడుకలలో, ఎమ్మెల్యే కొండయ్య తో పాటు, ఎమ్మెల్యే తనయులు టిడిపి యువ నేత గౌరీ అమర్నాథ్, తెలుగు దేశం పార్టీ చీరాలనియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మ హేంద్రనాథ్ లు కూడా పాల్గొ న్నారు. తొలుత నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి, అ త్యంత ఘనంగా సన్మానించా రు. ఆయా కార్యక్రమాలలో టిడిపి,బిజెపి,జనసేన పార్టీల కూ టమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# యనమల టీడీపీకి గుడ్ బై చెప్పనున్నారా



**కాకినాడ, డిసెంబర్ 11, పెన్ పవర్:** సీనియర్ నేత యనమల రామకృష్ణుడు తెలుగుదేశం పార్టీలో కంఫర్ట్ గా లేరని అర్థమవుతుంది. ఆయన అవసరమైతే పార్టీని వీడేందుకు కూడా సిద్ధమయినట్లే కనిపిస్తుంది. అందుకే యనమల నేరుగా పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెడుతూ లేఖ రాశారని తెలుగుదేశం పార్టీ వర్గాలే అభిప్రాయపడుతున్నాయి. యనమల చేసిన పనికి ఆయన సొంత జిల్లాకు చెందిన, టీడీపీ నేత రెడ్డి సుబ్రహ్మణ్యం అభ్యంతరం తెలిపారంటే.. అది ఆయనకంటూ చేయలేదన్నది సుస్పష్టం. పార్టీ అధినేత నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతనే రెడ్డి సుబ్రహ్మణ్యం యనమలపై విమర్శలకు దిగారని అనుకోవచ్చు. చంద్రబాబు కూడా యనమల చేసిన పనిని సులువుగా తీసుకోవడం లేదు. దీనిపై సీరియస్ గానే ఆలోచించి త్వరలోనే ఒక నిర్ణయానికి వచ్చే అవకాశముందని తెలిసింది. అలాగే యనమల కూడా అవసరమైతే పార్టీకి రాజీనామా చేసేందుకైనా సిద్ధమని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. యనమల రామకృష్ణుడు సీనియర్ నేత. చంద్రబాబు తో పాటు పార్టీ లోగుట్టు అంతా తెలిసిన నాయకుడిగా యనమలకు పేరుంది. పైగా బీసీ సామాజికవర్గం కావడంతో పాటు ఎన్టీఆర ను ముఖ్యమంత్రి పదవి నుంచి దించినప్పుడు కూడా చంద్రబాబుకు యనమల తన పూర్తి సహకారాన్ని అందించారు. అప్పటి నుంచి అంటే 1995 నుంచి మొన్నటి వరకూ యనమల రామకృష్ణుడు ప్రభ పార్టీలో వెలిగిపోయింది. అధికారంలో ఉంటే మంత్రి, లేకుంటే ఏదో ఒక పదవి ఆయనను వరిస్తూనే ఉంటుంది. అలాంటి యనమలను ఈసారి మాత్రం దూరం పెట్టారు. తొలిసారి యనమల లేని చంద్రబాబు కేబినెట్ ను చూడాల్సి వస్తుంది. బహుశ ఆయన ఊహించి ఉండరు. అప్పటి నుంచి కొంత అసహనంగా, అసంతృప్తితో ఉన్న యనమల తనకు కనీసం రాజ్యసభ స్థానమైనా ఇస్తారని భావించారు. అది కూడా సాధ్యం కాకపోవడంతో ఇక తన కలానికి పదును పెట్టినట్లు కనపడుతుంది. సీనియర్ నేత యనమల రామకృష్ణుడు రాసిన లేఖ తెలుగుదేశం పార్టీ వర్గాల్లోనే కాకుండా ప్రభుత్వ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. యనమల బీసీ కార్డు కూడా ఉపయోగించడం వ్యూహంలో భాగమేనని అంటారు. చంద్రబాబుకు చెందిన సామాజికవర్గానికి చెందిన వారికి కాకినాడ సెజ్ ను కట్టబెట్టారని ఆయన పరోక్షంగా లేఖలో ప్రస్తావించినట్లయింది. కాకినాడ సెజ్ పేరుతొ బీసీల సాగులో వున్న వేలాది ఎకరాల భూములను ప్రభుత్వ లాక్కొని ఒక సామాజికవర్గానికి చెందిన పారిశ్రామిక వేత్తలకు దారాదత్తం చేసిందని యనమల ఆరోపించారు. కేవీ రావు అంటే చంద్రబాబుకు చెందిన కమ్మ సామాజికవర్గమే. అంటే బాబూ సామాజికవర్గాన్నే యనమల నేరుగా ప్రశ్నించి ఫైర్ ఓపెన్ చేశారనే అనుకోవాలి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాకినాడ సెజ్ కోసం భూసేకరణ జరిగింది. కాకినాడ పోర్టును కేవీ రావుకు చంద్రబాబు కట్టబెట్టారంటూ విజయసాయిరెడ్డి వ్యాఖ్యనించిన తర్వాత యనమల లేఖ రాయడంతో ఏదో జరుగుతుందని అనిపిస్తుంది. యనమల రామకృష్ణుడి లేఖను అంత సులువుగా తీయలేం. పార్టీ నేతలే కాదు చంద్రబాబు కూడా అంత సులువుగా తీసుకోరు. కానీ చంద్రబాబు ఏ ఆపరేషన్ చేసినా చేతికిమట్టి అంటకుండా చేస్తారన్న పేరుంది. అందుకే యనమల విషయంలో త్వరలోనే కఠిన నిర్ణయం ఉండే అవకాశాలున్నాయని అంటున్నారు. నిజానికి ఖయనమలకు తెలుగుదేశం పార్టీలో మంచి ప్రయారిటీయే ఇచ్చారు. శాసనమండలిలో పార్టీ నేత అవకాశం ఇచ్చారు. అదే సమయంలో మొన్నటి ఎన్నికల్లో తుని అసెంబ్లీ నియోజకవర్గ టిక్కెట్ ను యనమల కుమార్తె దివ్యకు, ఏలూరు ఎంపీ టిక్కెట్ ను యనమల అల్లుడు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కు ఇచ్చారు. యనమల వియ్యంకుడు పుట్టా సుధాకర్ యాదవ్ కు మైదుకూరు ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారు. ముగ్గురు మొన్నటి ఎన్నికల్లో విజయంసాధించారు. యనమల ఇప్పటికే ఎమ్మెల్సీగా ఉన్నారు. టీడీపీలో ఏ కుటుంబానికి ఇన్ని టిక్కెట్లు ఇవ్వలేదు. అయినా కూడా యనమల కుటుంబంలో ఎవరికీ మంత్రిపదవి దక్కకపోవడంతో ఆయన ఈ రకమైన వ్యాఖ్యలతో బీసీ కార్డును ఉపయోగిస్తూ ప్రభుత్వాన్ని, చంద్రబాబును ఇరుకున పెట్టేవిధంగా లేఖ రాశారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న కాలంలో యనమల రామకృష్ణుడు మరింత ఇబ్బందులు కలగచేస్తారన్న ఆందోళన కూడా తెలుగుదేశం పార్టీలో ఉంది. అయితే దాని నుంచి బయటపడే మార్గాలను కూడా ఇప్పటి నుంచి పార్టీ నాయకత్వం చూస్తున్నట్లు తెలిసింది. మొత్తం మీద టీడీపీలో యనమల లేఖ కలకలం ఇప్పట్లో మాత్రం ఆగేట్లు లేదు.

# 20 పనులకు సీఆర్డీయే ఆమోదం

**విజయవాడ. డిసెంబర్ 11, పెన్ పవర్:** అమరావతి రాజధాని పనులు తిరిగి ప్రారంభం కానున్నాయి. రాజధానిలో చేపట్టనున్న 20 సివిల్ పనులకు రూ.11,467 కోట్లు వ్యయానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ఇచ్చే రుణం నుంచి ఈ పనులు చేపట్టనున్నారు. కూటమి సర్కార్ అమరావతి రాజధానిని తిరిగి పట్టాలెక్కిస్తుంది. ఇప్పటికే జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి కాగా...తాజాగా రాజధాని అమరావతిలో చేపట్టాల్సిన పలు పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఆర్డీఏ ఆమోదించిన 20 సివిల్ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అమరావతిలో చేపట్టనున్న 20 సివిల్ పనులకు రూ. 11,467 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం జీవోలో పేర్కొంది.అమరావతి అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ సంయుక్తంగా రూ.15 వేల కోట్ల రుణం ఇవ్వనున్నాయి. ఈ రుణంతో అమరావతి పనులు చేపట్టేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ముందుగా గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఏఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇందుకు పూర్తిగా నిధుల విడుదలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జడ్జిలు, మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారుల ఇండ్ల నిర్మాణానికి నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు సచివాలయ టవర్లు, అసెంబ్లీ, ఇతర మౌలిక సదుపాయాలకు కోసం ఈ నిధులు వినియోగించనున్నారు.అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు వెడల్పు పెంచడంతో పాటు శాఖమూరు, నీరు కొండవద్ద రిజర్వాయర్ నిర్మాణానికి రూ.1585 కోట్లు ఖర్చు చేయనున్నారు. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టులో భాగంగా 12 టవర్లతో 1200 అపార్ట్ మెంట్లు నిర్మించనున్నారు. ఇందుకు రూ.984 కోట్లు కేటాయించనున్నారు.




అమరావతి పరిధిలోని వరద కాలువలు, డ్రెయిన్లు, నీటి సరఫరా, సీవరేజీ, యుటిలిటీ డక్టులు, ఫుట్ పాత్ లు, సైకిల్ ట్రాక్ ల ఏర్పాటుకు నిధులను ఖర్చుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజధాని పరిధిలోని 20 సివిల్ పనులకు రూ.11,467 కోట్లు వ్యయం చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఆంధ్రప్రదేశ్ సీఆర్డీఏ ప్రాజెక్టు బిల్డింగ్ డిజైన్ ఎంపిక కోసం అధికారులు ఓటింగ్ నిర్వహించారు. ఇటీవల ఓటింగ్ గడువు ముగిసింది. ఎక్కువమంది 4వ డిజైన్‌కు మద్దతు తెలిపారు. అయితే ఓటింగ్ విషయంలో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. గడువును అధికారులు పొడిగించారు. మరింత మందిని ప్రజారాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం చేయడం కోసం.. ఈనెల 14వ తేదీ వరకు ఓటింగ్ గడువు పెంచారు. ఇంకా ఓటింగ్‌లో పాల్గొనని వారు ఏపీ సీఆర్డీఏ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి నచ్చిన డిజైన్‌ను ఎంపిక చేయాలని అధికారులు కోరారు. 06 అమరావతిలో నిర్మించ తలపెట్టిన ఏపీ సీఆర్డీఏ భవనం ఎలా ఉండాలనే దానిపై.. అధికారులు అభిప్రాయ సేకరణ నిర్వహించారు. దీనికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. సీఆర్డీఏ వెబ్‌సైట్ ద్వారా ఓటింగ్ నిర్వహించగా.. వారం రోజుల్లో 9,756 మంది తమ అభిప్రాయాన్ని చెప్పారు. 4వ డిజైన్‌కు 3 వేల 354 మంది ఓటు వేశారు. ప్రజల అభిప్రాయాలను అధికారులు సీఆర్డీఏ వెబ్‌సైట్‌లో ఉంచారు.

# చిరుద్యోగి నుంచి పెద్దల సభకు... సానా సతీష్ స్టోరీ...

**కాకినాడ, డిసెంబర్ 11, పెన్ పవర్:**
టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడిని కలిశారు ఆ పార్టీ అభ్యర్థి సానా సతీష్. పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్న తనను పెద్దలసభకు పంపిస్తుండడంపై సంతోషం వ్యక్తంచేశారు. పార్టీ అధినేతకు కృతజ్ఞతలు తెలిపారు. గత ఎన్నికల్లో కాకినాడ ఎంపీ టికెట్ ఆశించిన సానా సతీష్‌కు కూటమి సర్దుబాట్లలో భాగంగా చంద్రబాబు నాయుడు ఇవ్వలేకపోయారు. ఇప్పుడు రాజ్యసభకు సానా సతీష్‌ను పంపిస్తున్నారు. దీంతో భావోద్వేగానికి గురయ్యారు సానా సతీష్. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామిని అవుతానని, పార్టీ లైన్ ప్రకారం సభలో తన వాయిస్ బలంగా వినిపిస్తానని చెప్పారు. సానా సతీష్‌తో పాటు.. మరో ఇద్దరు రాజ్యసభ అభ్యర్థులు బీద మస్తాన్‌రావ్, ఆర్.కృష్ణయ్య కూడా చంద్రబాబును కలిశారు.కాకినాడ లోక్‌సభ టికెట్ ఆశించిన తెలుగుదేశం పార్టీ నాయకుడు సానా సతీష్ రాజ్యసభలో అడుగుపెట్టనున్నారు. గత ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేయాలని భావించిన సతీష్‌కు పొత్తుల లెక్కలు కలిసిరాలేదు. కాకినాడ ఎంపీ సీటు జనసేనకు దక్కడంతో ఆయన కూటమి విజయానికి కృషి చేసి పార్టీ పట్ల కమిట్‌మెంట్ చాటుకున్నారు. సానా సతీష్ ఇప్పుడు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వనుండటంతో ఆయన శిబిరంలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.కాకినాడకు చెందిన సానా సతీష్‌ను రాజ్యసభ అభ్యర్థిగా టీడీపీ ప్రకటించింది. గత ఎన్నికల్లో కాకినాడ ఎంపీ సీటు ఆశించినా అనూహ్య పరిణామాలతో ఆ స్థానాన్ని పిఠాపురం జనసేన నాయకుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కు కేటాయించారు. అయినా ఏ మాత్రం నిరాశపడని సతీష్ పార్టీ పట్ల కమిట్‌మెంట్‌తో ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేశారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన మాజీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ స్థానాన్ని భర్తీచేసేందుకు టీడీపీ సానా సతీష్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. రాజ్యసభకు నామినేషన్ వేసిన సానా సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికవ్వనుండటంతో ఆయన శిబిరంలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.ఒక సామాన్యుడిగా మొదలైన సానా సతీష్ ప్రస్థానం కృషి, పట్టుదల, అకుంఠత దీక్షతో రాజ్యసభలో అడుగుపెట్టేలా చేసింది.. సానా సతీష్‌బాబు ఫౌండేషన్ వ్యవస్థాపకుడిగా కాకినాడ వాసులకు సుపరిచితుడైన ఆయన కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని తమ్మవరంలో 1972 ఆగస్టు 19న జన్మించారు. తల్లిదండ్రులు సానా సుబ్బారావు, సత్యప్రభ.. ఆయనకు భార్య నాగజ్యోతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పీఆర్ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్,పాలిటెక్నిక్ డిప్లొమా చదివారు.తండ్రి విద్యుత్తు ఉద్యోగిగా పనిచేస్తూ మరణించడంతో సతీష్ కారుణ్య నియామకం కింద 1994లో అదే శాఖలో ఉద్యోగం పొందారు. అనంతరం బీటెక్ పూర్తిచేశారు. విద్యుత్తు శాఖ సబ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న సతీష్ 2005లో ఉద్యోగానికి రాజీనామా చేశారు. తర్వాత హైదరాబాద్ వెళ్లి వ్యాపారాలపై దృష్టిపెట్టారు. వాన్‌పిక్, మ్యాట్రిక్స్, మహాకల్ప ఇన్‌ఫ్రా తదితర 14 కంపెనీల్లోనూ డైరెక్టర్‌గా పనిచేశారు. స్థిరాస్తి వ్యాపారం, ఫుడ్ అండ్ బెవరే?జ్, సీపోర్టు, పవర్ అండ్ ఎనర్జీ రంగాల్లో రాణించారు.సతీష్‌బాబు చదువుకుంటున్న రోజుల్లో అండర్-15 కాకినాడ క్రికెట్ టీంకు ప్రాతినిధ్యం వహించారు. పదేళ్లపాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా వ్యవహరించారు. బిజినెస్ రంగంలో తనదైన ముద్ర వేసిన ఆయన ప్రముఖ సినీ దర్శకుడు, రచయిత వంశీ పసలపూడి కథల పుస్తకాన్ని అచ్చువేయించి సాహిత్య రంగం పట్ల తన అనుభవాన్ని చాటుకున్నారు. సానా సతీష్ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఉన్న ఆయన ఇప్పుడు స్వయం కృషితో ఎదిగి రాజ్యసభలో అడుగు పెట్టనున్నారు.

### సానాకు చానా చరిత్ర

సానా సామాన్యుడు కాదు.. చానా చరిత్ర ఉంది అని ఎందుకు చెప్పాం అంటే ఆయన బ్యాక్ గ్రౌండ్ అలాంటిది మరి.. ఒక సామాన్య ఉద్యోగిగా ఉండి.. కోట్ల రూపాయల సామ్రాజ్యం నిర్మించడం మాత్రమే కాదు.. సీబీఐ, ఈడీ కేసుల్లోనూ ఆయన పేరు మారుమోగింది. ఏకంగా ఇద్దరు సీబీఐ డైరక్టర్ల మధ్య గొడవే రగిల్చింది. మనీలాండరింగ్ కేసుల్లో ఈడీ ఆయన్ను అరెస్టు చేసింది. 2017లో సంచలనం సృష్టించిన మీట్ ఎక్స్‌పోర్టర్ మెయిన్ ఖురేషీ కేసులో మెయిన్ పాత్రదారి సానా సతీష్. మనీ లాండరింగ్ చేశారని ఆయన్ను అప్పుడు ఈడీ అదుపులోకి తీసుకుంది. అప్పట్లో సతీష్ ఇచ్చిన స్టేట్‌మెంట్ సీబీఐలో కుంపట్లు రాజేసింది. ఏకంగా ఆ సంస్థ స్పెషల్ డైరక్టర్ రాకేష్ ఆస్థానాపై కేసు నమోదైంది. అప్పటి డైరక్టర్ ఆలోక్ వర్మ పదవి ఊడిపోయింది. ప్రత్యేక డైరక్టర్, చాలా మంది సీనియర్ అధికారులకు స్థానచలనం కలిగింది. మెయిన్ ఖురేషీ కేసులో సతీష్ ను విచారణకు పిలిచి వేధించకుండా ఉండేందుకు అప్పటి స్పెషల్ డైరక్టర్ రాకేష్ ఆస్థానాకు డబ్బులు ఇచ్చినట్లుగా సతీష్ చెప్పినట్లు ఆరోపణలు వచ్చాయి. దాని ఆధారంగానే రాకేష్ పై సీబీఐ కేసు నమోదు చేసింది. 2017 అక్టోబర్ , నవంబర్ లో ప్రతీవారం విచారణకు రావలసిందిగా సీబీఐ సమన్లు పంపింది. అయితే భవిష్యత్‌లో విచారణ పేరుతో వేధించకుండా ఉండేందుకు ఐదు కోట్లు చెల్లించేందుకు ఒప్పందం కుదిరిందని మూడు కోట్లు సీబీఐ అధికారులకు ముడుపుల రూపంలో ఇచ్చారని సతీష్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయం బయటకు వచ్చాక రాకేష్‌పై కేసు నమోదైంది. ఆ తర్వాత ఆయన.. మిగిలిన రెండుకోట్లు డైరక్టర్ అలోక్ వర్మకు ఇస్తున్నారని ఆరోపణలు చేశారు. దీంతో డైరక్టర్ ? స్పెషల్ డైరక్టర్ మధ్య యుద్ధమే జరిగింది. ఈ దెబ్బతో ప్రభుత్వం ఇద్దరినీ తొలగించి.. మన్నెం నాగేశ్వరరావును డైరక్టర్‌గా నియమించింది. ఆ కేసు ఇప్పటికీ కొనసాగుతోంది.

### పవన్‌తో పోటీ ? అప్పుడు ఓటమి ఇప్పుడు గెలుపు

చంద్రబాబు స్కిల్ కేసులో అరెస్టైనప్పుడు.. తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం కార్యక్రమాల నిర్వహణకు సతీష్ ఆర్థికంగా అండగా నిలబడ్డారని.. ఆ కారణంతో ఆయన ఎన్నికలకు ముందు కాకినాడ లోక్‌సభ టికెట్ కోసం ప్రయత్నించారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే కాకినాడ టికెట్‌ను పవన్ తన సన్నిహితుడైన ఉదయ్‌కు ఇప్పించే విషయంలో చాలా పట్టుదలగా వ్యవహరించారు. దీంతో సానాకు టికెట్ దక్కలేదు. అప్పుడు పవన్ కారణంగా ఆయనకు చేదు అనుభవం ఎదురైంది. ఈసారి రాజ్యసభ విషయంలో మళ్లీ పవన్ కల్యాన్‌ను ఫేస్ చేయాల్సి వచ్చింది. . టీడీపీ నుంచి సానా సతీష్, జనసేన నుంచి పవన్ కల్యాన్ సోదరుడు నాగబాబు పోటీకి వచ్చారు. ఈ సారి సానా సతీష్ తన అభ్యర్థిత్వం విషయంలో గట్టిగా నిలబడటంతో ఆయనకు టికెట్ ఇచ్చి.. పవన్ ను శాంతింపజేయడం కోసం చంద్రబాబు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవలసి వచ్చింది.

# వైవీ, సజ్జల, విజయసాయిలలో వారుసుల టెన్షన్




**విజయవాడ, డిసెంబర్ 11, పెన్ పవర్:** కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత వైసీపీ హయాంలోని అక్రమాలు, అవినీతిపై ప్రత్యేక ఫోకస్ పెడుతుంది.. ఆ క్రమంలో వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పనిచేసిన సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు భార్గవ్‌రెడ్డి, ఎంపీ వైసీ సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్‌రెడ్డి, విజయసాయి రెడ్డి అల్లుడు శరత్ చంద్రరెడ్డిలపై నమోదవుతున్న కేసులు, అవినీతి ఆరోపణలు పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చనీయాంశంగా మారాయి.ఆ ముగ్గురి వారుసలు ఎప్పుడూ రాజకీయంగా ఫోకస్ అవ్వలేదు. అయితే తమ వారి అధికారబలంతో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైసీపీ రాజ్య సభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి కుమారుడు వైవి విక్రాంత్ రెడ్డి ఏపి హైకోర్టునాశ్రయించారు. డిసెంబర్ రెండో తేదీన మంగళగిరిలో సిఐడి పోలీసులు వైవి సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డి మీద ఎ1గా కేసు నమోదైంది. తనను బెదిరించి, భయపెట్టి కాకినాడ డీప్ వాటర్ పోర్ట్, కాకినాడ సెజ్‌లోని వాటాలను బలవంతంగా రాయించుకున్నారని కేవీరావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ పోలీసులు కేసుపెట్టారు. అదే కేసులో ముందస్తుబెయిల్ కోసం వైవి విక్రాంత్ రెడ్డి ఎపి హైకోర్టును ఆశ్రయించారు. కాకినాడ పోర్టు వ్యవహారంలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సీరియస్‌గా ఉండటంతో విక్రాంత్‌కు ఉచ్చు బిగుసుకోవడం ఖాయమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.గత వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు ఆయన కుమారుడికీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రోజుకో షాకిస్తోంది. ఇప్పటికే సజ్జల రామకృష్ణను టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో టార్గెట్ చేస్తున్న ప్రభుత్వం.. ఆయన కుమారుడు సజ్జల భార్గవ్ రెడ్డిని సోషల్ మీడియా పోస్టుల విషయంలో టార్గెట్ చేస్తోంది. ఇదే క్రమంలో రాష్ట్రంలోని పలు చోట్ల భార్గవ్ రెడ్డిపై నమోదైన కేసుల్ని క్వాష్ చేయాలని ఆయన సుప్రీంకోర్టు వరకూ వెళ్లారు.రాష్ట్రంలో గత ప్రభుత్వంలో వైసీపీ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై రాష్ట్రవ్యాప్తంగా కేసులు నమోదవుతున్నాయి. అందులో భాగంగా అరెస్టు అయిన నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా సజ్జల భార్గవ్ రెడ్డిపైనా కేసులు నమోదు చేస్తున్నారు. దీంతో ఆయన సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. దానిపై విచారణకు నిరాకరించిన సుప్రీం కోర్టు ఏపీ హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేసి షాక్ ఇచ్చింది.ఇక విజయసాయిరెడ్డి అల్లుడి సొంత సోదరుడు శరత్‌చంద్రారెడ్డికి కూడా కేసులు ఉచ్చు బిగుసుకుంటుంది. అరబిందో శరత్ చంద్రారెడ్డి ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడిగా ఉన్నారు. ని ఢిల్లీ మద్యం సిండికేట్లకు శరత్ చంద్రారెడ్డి సారథ్యం వహిస్తున్నారని ఈడీ ఆరోపించడం కలకలం రేపింది. ఇప్పుడు కాకినాడ పోర్టు, సెజ్ అవినీతిలో కూడా శరత్ చంద్రారెడ్డి హైలెట్ అవుతున్నారు . పోర్టు షేర్లను బలవంతంగా అరబిందోకి కట్ట బెట్టారన్న ఆరోపణలున్నాయి.. దాంతో పీకల్లోతు కూరుకుపోయిన విజయసాయి రెడ్డి తన అల్లుడు అరబిందో శరత్ చంద్రారెడ్డిని కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. మొత్తానికి రాజకీయాలతో ప్రత్యక్ష సంబంధం లేకపోయినా, తెరవెనుక రాజకీయాల్లో ఫోకస్ అవుతున్న ఈ వారసుల వ్యవహారం తీవ్ర చర్చనీయాంగా మారింది.

# స్పర్శ దర్శనం పై కీలక నిర్ణయం

**కర్నూలు, డిసెంబర్ 11, పెన్ పవర్:** శ్రీశైలం మల్లన్న స్పర్శదర్శనంపై దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రద్దీ రోజుల్లోనూ స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. శని, ఆది, సోమవారాలు, పండుగ రోజుల్లోనూ స్పర్శదర్శనం కల్పిస్తామని శ్రీశైలం దేవస్థానం ఈవో ప్రకటించారు. స్పర్శదర్శనంపై శ్రీశైలం దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న రోజుల్లోనూ స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు శ్రీశైలం దేవస్థానం నూతన ఈవో శ్రీనివాసరావు ప్రకటించారు. శని, ఆది, సోమవారాలు, పండుగ రోజుల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. భక్తుల రద్దీ సమయాల్లో స్పర్శదర్శనాలు, అభిషేకాలు నిలిపివేస్తూ శ్రీశైలం దేవస్థానం గతంలో నిర్ణయం తీసుకుంది. భక్తుల విజ్ఞప్తి మేరకు దేవస్థానం వైదిక కమిటీ, అధికారులతో చర్చించి రద్దీ సమయాల్లోనూ స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. రద్దీ రోజుల్లో నాలుగు విడతల్లో అలంకార దర్శనం, మూడు విడతల్లో స్పర్శ దర్శనం కల్పించనున్నట్లు ఈవో పేర్కొన్నారు.శని, ఆది, సోమవారాలతో పాటు, పర్వదినాలు, సెలవు రోజుల్లో కూడా స్పర్శ దర్శనానికి అవకాశం ఇస్తామని ఈవో స్పష్టం చేశారు. అయితే స్పర్శ దర్శనం కోసం భక్తులు ఆన్‌లైన్ ద్వారా టికెట్లు పొందేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. శ్రీశైలం మల్లన్న నిత్యం వేల సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారు. పండుగల సమయాల్లో రద్దీ అధికంగా ఉంటుంది. ఇక కార్తీక మాసం, మహాశివరాత్రి రోజుల్లో శ్రీశైలం భక్తులతో కిటకిట లాడుతుంటుంది. హైదరాబాద్ కు సమీపంలో ఉండడంతో తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీశైల క్షేత్రానికి వస్తుంటారు. శ్రీశైలం ప్రాజెక్టు, ఘాట్ రోడ్డు అందాలు, రోప్ వే, బోటు ప్రయాణం, సీ ప్లేన్ టూరిజంతో శ్రీశైలంలో టూరిస్టుల సంఖ్య పెరుగుతోంది.శ్రీశైలం ఆలయ దర్శన వేళల్లో మార్పులు చేసినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. శ్రీశైలంలో నిన్న భక్తుల రద్దీ అధికంగా ఉంది. సోమవారం కావడంతో మల్లన్నను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే పాతాళగంగలో పుణ్యస్నానాలు చేసి, స్వామి దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే దేవస్థానం అధికారులు అనుమతించారు. దీంతో స్వామి దర్శనానికి మూడు గంటలకు పైగా సమయం పట్టింది. క్యూలైన్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.శ్రీశైలం మల్లికార్జున స్వామి తెలంగాణ గద్వాలకు చెందిన ఓ భక్తుడు బంగారు నామాలను విరాళంగా అందించారు. జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన అనికేత్ సాయి ఈవో శ్రీనివాసరావుకు 68 గ్రాముల బంగారు నామాలను అందించారు. త్రిపుండ్రాల నామాలను ప్రత్యేక పర్వదినాల్లో స్వామివారికి అలంకరించేందుకు విరాళంగా అందించినట్లు భక్తుడు అనికేత్ తెలిపారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనంతో పాటు లడ్డూ ప్రసాదం, పరిమళ విభూది, కుంకుమ, శేష వస్త్రాలను పండితులు అందజేశారు

# కుప్పంలో నకిలీ డికేటీ పట్టాల స్కాం పోలీసుల అదుపులో నిందితుడు

**హైదరాబాద్ పెన్ పవర్:** సిఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో నకిలీ డికేటి పట్టాలు స్కాం బయటపడింది. భారీ ఎత్తున నకిలీ డికేటి పట్టాలు జారీ చేసిన నిందితుడిని అధికారులు గుర్తించారు. గత పదేళ్లుగా భారీ ఎత్తున ఇష్టారాజ్యంగా నకిలీ డికేటి పట్టాలు కంప్యూటర్ ఆపరేటర్ జారీ చేసాడు. గుడిపల్లి తహశీల్దార్ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేసిన జగదీష్ గా గుర్తించారు. గుడిపల్లి తహశీల్దార్ పోలీసులకు ఫిర్యాదుతో వచ్చిన నకిలీ డి.కేటి పట్టాలు స్కాం వెలుగులోకి వచ్చింది. కుప్పంలో నకిలీ డికేటి పట్టాలను సృష్టించిన నిందితుడు జగదీష్ ను పోలీసులు అరెస్టు చేసారు. గుడిపల్లి మండలంలో రైతులకు నకిలీ డీ - పట్టాలను జారీ చేస్తూ భారీగా సంపాదించాడు. 8 జీరాక్స్ ఖాళీ డి- పట్టాలు, 2 నకిలి పట్టాలు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ పట్టాలను రైతులు నిజమైన పట్టాలుగా నమ్మి, కోర్టు కేసుల్లో కూడా దాఖలు చేసినట్లు గుర్తించారు. ఎవరైనా నకిలీ డి -పట్టాలను రైతులకు అందిస్తే చర్యలు తీసుకుంటామని డిఎస్పీ పార్థసారథి హెచ్చరించారు.

# జైస్వాల్‌పై బీసీసీఐ సీరియస్.. అడిలైడ్ హోటల్లో ఏం జరిగింది..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ బీసీసీఐకి ఆగ్రహాన్ని తెప్పించే పని చేశాడు. సీనియర్లు, తన సహచరులంతా నిర్ధేశించిన సమయానికి ఎయిర్‌పోర్టుకి వెళ్లే బస్సెక్కితే.. తాను మాత్రం ఓ అరగంట లేటుగా హోటల్ నుండి బయటకొచ్చాడు. అలా అని బస్సులోని ఇతర క్రికెటర్లు అతను వచ్చే దాకా ఆగలేదు. కాసేపు వేచి చూసి.. అతను లేకుండానే అక్కడి నుండి బయలు దేరారు. ఈ ఘటనపై అడిలైడ్ సెక్యూరిటీ విభాగం బీసీసీఐకి ఫిర్యాదు చేసినట్లు కథనాలు వస్తున్నాయి.

**అసలేం జరిగిందంటే..?**

బ్రిస్బేన్ వేదికగా జరగనున్న మూడో టెస్టు కోసం రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా బుధవారం(డిసెంబర్ 11) నుంచి అడిలైడ్ నుండి గబ్బా చేరుకోవాలి. ఈ ప్రయాణమే భారత ఆటగాళ్ల మధ్య వివాదానికి ఆజ్యం పోసింది.


నివేదికల ప్రకారం, అడిలైడ్ నుండి భారత ఆటగాళ్లు ప్రయాణించాల్సిన విమానం బుధవారం ఉదయం 10:05 గంటలకు షెడ్యూల్ చేయబడింది. అందుకోసం, టీమ్ బస్సు బుధవారం ఉదయం 8:30 గంటల కల్లా హోటల్ నుండి విమానాశ్రయానికి బయలుదేరేలా ప్లాన్ చేశారు. కెప్టెన్ రోహిత్ శర్మతో సహా ఇతర ఆటగాళ్లు 8.20 కల్లా బస్సెక్కారు. అయితే యువ ఆటగాడు జైస్వాల్ మాత్రం ఆ దరిదాపుల్లో ఎక్కడా కనిపించ లేదు. తన ఆలస్యానికి గల కారణాన్ని ఇతరులకు చెప్పలేదు.

అతని కోసం ఓ అరగంట పాటు వేచి చూసిన ఇతర సభ్యులు.. ఎంతకూ రాకపోయేసరికి జైస్వాల్ లేకుండానే వెళ్లిపోయారు. తీరా 8:50కి హోటల్ నుండి బయటకొచ్చిన జైశ్వాల్ భారత ఆటగాళ్లు వెళ్లాల్సిన బస్సు కనిపించకపోయేసరికి ఖంగు తిన్నాడు. హుటాహుటీన టీమ్ సెక్యూరిటీ అధికారితో కలిసి కారు ఎక్కి విమానాశ్రయం వైపు పరుగులు తీశాడు. ఈ ఘటనను అడిలైడ్ సెక్యూరిటీ విభాగం బీసీసీఐ దృష్టికి తేవడంతో వివాదం పెద్దదైంది. అతని ఆలస్యానికి గల కారణం ఏంటనేది ఇంకా తెలియరాలేదు. రాబోయే రోజుల్లో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

**చెరొక విజయం..**

ఐదు మ్యాచ్‌ల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఇరు జట్లు చెరొక టెస్టులో విజయం సాధించాయి. పెర్త్ టెస్టులో టీమిండియా గెలుపు అందుకోగా.. అడిలైడ్ పోరులో ఆతిథ్య ఆసీస్ విజయాన్ని అందుకుంది. ఇక మూడో టెస్ట్ డిసెంబర్ 14 నుండి 18 వరకు బ్రిస్బేన్ లోని గబ్బా వేదికగా జరగనుంది.

# బుమ్రాకు ఛాలెంజ్.. 149 కి.మీ వేగంతో బాబర్‌ను డకౌట్ చేసిన 18 ఏళ్ళ పేసర్






**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుత ప్రపంచ క్రికెట్ లో స్టార్ బౌలర్ల లిస్టులో బుమ్రా ఖచ్చితంగా ఉంటాడు. మూడు ఫార్మాట్ లలో నిలకడగా రాణించే అతి కొద్ది మంది బౌలర్లలో బుమ్రా ఒకడు. తన పదునైన యార్కర్లు, స్వింగ్, బౌన్స్ తో ఎంతటి స్టార్ బ్యాటర్ నైనా బోల్తా కొట్టిస్తాడు. ప్రపంచ స్టార్ బ్యాటర్లు సైతం ఈ యార్కర్ల వీరుడిని ఎదుర్కొనడానికి ఇబ్బంది పడతారు. ఇప్పటికే క్రికెట్ లో తనదైన ముద్ర వేసిన బుమ్రా..నెంబర్ వన్ బౌలర్ గా కితాబులందుకుంటున్నాడు. బుమ్రాకు తాను పోటీ అని సౌతాఫ్రికా యువ ఫాస్ట్ బౌలర్ క్వేనా మఫాకా తెలిపాడు. సౌతాఫ్రికా 18 ఏళ్ళ ఫాస్ట్ బౌలర్ గతంలో తాను బుమ్రా కంటే గొప్ప బౌలర్ అని చెప్పుకొచ్చాడు. ఇది విని చాలా మంది ఆశ్చర్యపోయారు. అయితే తాను ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడు. పాకిస్థాన్ తో స్వదేశంలో జరుగుతున్న తొలి టీ20లో మఫాకా తన ఫాస్ట్ బౌలింగ్ తో పాక్ ను భయపెట్టాడు. ముఖ్యంగా అతను వేసిన రెండో ఓవర్ లో రెండు బంతులు 150 పైగా స్పీడ్ వేయడం విశేషం. అతను వేసిన మూడో బంతి గంటకు 149 కి.మీ వేగంతో వేయగా..బాబర్ ఈ బంతికి వికెట్ కీపర్ కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. గంటకు 145 కి.మీ వేగంతో నిలకడగా బంతులు వేస్తున్న మఫాకా భవిష్యత్తులో గొప్ప బౌలర్లలో ఒకడిగా నిలిచే అవకాశం ఉంది. ఇప్పటికే ఆ జట్టులో రబడా లాంటి ప్రపంచ స్థాయి బౌలర్ ఉన్నాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదటి బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. మిల్లర్ 40 బంతుల్లో 82 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. చివర్లో లిండే 48 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోర్ అందించాడు. లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 172 పరుగులకే పరిమితమైంది. మహ్మద్ రిజ్వాన్ చివరి వరకు క్రీజ్ లో ఉన్నప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. డిసెంబర్ 13 న ఇరు జట్ల మధ్య రెండో టీ20 జరుగుతుంది.

# బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ.. గబ్బా టెస్టుకు వర్షం ముప్పు?







**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతిష్టాత్మక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ పోరు రసవత్తరంగా సాగుతోంది. పెర్త్ గడ్డపై టీమిండియా విజయం సాధిస్తే.. అడిలైడ్‌లో ఆతిథ్య ఆసీస్ 10 వికెట్ల తేడాతో రోహిత్ సేనను చిత్తు చేసి సిరీస్ ను 1-1తో సమం చేసింది. ఇప్పుడు మూడో పోరుకు సమయం ఆసన్నమైంది. శనివారం నుంచి బ్రిస్బేన్ వేదికగా ఈ ఇరు జట్ల మధ్య మూడో టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ కీలక టెస్టుకు వర్షం ముప్పు పొంచి ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

బుధవారం బ్రిస్బేన్ నగరంలో 75.8మీటర్ల వర్షపాతం నమోదైంది. గురువారం కూడా వర్షం కురిసే అవకాశాలు ఉన్నట్లు %ూఎఎబఔమ్ఫ్రవతీ% అంచనా వేసింది. దీనికి తోడు టెస్ట్ మ్యాచ్ జరగనున్న ఐదు రోజుల్లో నాలుగు దినాలు వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయి. ఇదే అభిమానులను కలవపాటుకు గురి చేస్తోంది. కీలక పోరు ఎక్కడ వర్షార్పణం అవుతోందో అన్న భయం అభిమానులను వెంటాడుతోంది.

**బ్రిస్బేన్ టెస్ట్ ఐదు రోజుల వాతావరణం**

డే 1 (డిసెంబర్ 14): స్థానిక కాలమానం ప్రకారం, శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో 60 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని BBC వెదర్ అంచనా వేసింది. ఈ కారణంగా మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభం కానుంది. AccuWeather మొదటి రోజు గరిష్టంగా 88 శాతం వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది.

డే 2 (డిసెంబర్ 15): BBC వెదర్ ప్రకారం, ఆదివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో 70 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది. AccuWeather ఆదివారం ఉదయం పూట 55 శాతం వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

డే 3 (డిసెంబర్ 16): మూడో రోజు కాస్త మెరుగ్గానే ఉంది. వర్షం అంతరాయం కలిగించే అవకాశాలు చాలా తక్కువ. BBC వెదర్ ప్రకారం మూడో రోజు మ్యాచ్ జరిగే సమయాల్లో వర్షం అంచనా 12 శాతం నుండి 34 శాతం మధ్య ఉంది.

డే 4 (డిసెంబర్ 17): BBC వెదర్ ప్రకారం నాలుగో రోజు ఆట సమయాల్లో 35 శాతం వర్షపాతం వచ్చే అవకాశం ఉందని అంచనా. AccuWeather కూడా నాల్గవ రోజు వర్షం కురిసే అవకాశాలు 42 శాతం ఉన్నట్లు అంచనా వేసింది.డే 5 (డిసెంబర్ 18): ఐదవ రోజు వాతావరణం క్లియర్ గా ఉంది. పగటిపూట సూర్యుడు కనిపించనున్నాడు. BBC వెదర్ ప్రకారం సాయంత్రం వేళ వర్షం కురిసే అవకాశం ఉంది. కానీ ఆ సమయానికి ఆట పూర్తి కావొచ్చు.

# బాలయ్య హీరోయిన్ సొగసైన ప్రదర్శన



# పూజ బేబీ మాస్టర్ ప్లాన్ అదేనా..!



**హైదరాబాద్ పెన్ పవర్:** అదేంటో చిత్రంగా బుట్ట బొమ్మ పూజా హెగ్డేకి చేతిలో సినిమాలు పెద్దగా లేకపోయినా సరే టీవీ ఆన్ చేస్తే చాలు అమ్మడు దర్శనమిస్తుంది. అదెలా సాధ్యం అనుకుంటున్నారా.. సినిమాల కన్నా అమ్మడు ఈమధ్య ఎక్కువగా వాణిజ్య ప్రకటనలల్లో కనిపిస్తుంది. పూజా హెగ్దే యాడ్స్ బాగా ట్రెండింగ్ లో ఉంటున్నాయి. ప్రస్తుతం అమ్మడు మజా, గార్నియర్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాడ్స్ చేస్తుంది. ఈ యాడ్స్ ద్వారా తన ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ ని అలరిస్తుంది పూజా హెగ్దే.తెలుగులో రాధే శ్యాం తర్వాత ఒక్కటంటే ఒక్క ఛాన్స్ కూడా అందుకోలేదు. గుంటూరు కారం నుంచి ఆమె ఎగ్జిట్ అవ్వడమే ఆమెకు శాపంగా మారింది. అదేంటో మొన్నటిదాకా తెలుగులో ప్రతి స్టార్ సినిమాలో పూజానే హీరోయిన్ అన్న రేంజ్ నుంచి అమ్మడికి ఒక్క సినిమా ఛాన్స్ కూడా ఇవ్వలేనంత విధంగా గ్రాఫ్ పడిపోయింది. ఐతే కెరీర్ పరంగా డీలా పడాల్సిన అవసరం లేదని భావిస్తున్న పూజా హెగ్దే వాణిజ్య ప్రకటనల ద్వారా ప్రేక్షకులను అలరిస్తుంది.సౌత్ లో టాప్ ప్లేస్ దాకా వెళ్లిన పూజా హెగ్దే బాలీవుడ్ లో కూడా లక్ కలిసి రాక ఇబ్బంది పడుతుంది. ప్రస్తుతం దేవ అనే సినిమా చేస్తున్న పూజా బేబ్ నెక్స్ట్ సినిమా ఛాన్స్ ల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుంది. పూజా హెగ్దే గ్లామర్ ట్రీట్ ని మిస్ అవుతున్న ఆడియన్స్ ఆమెను త్వరగా వెండితెర మీద చూడాలని ఆశిస్తున్నారు. పూజా ఫ్యాన్స్ మాత్రం ఆఫర్లు లేట్ గా వచ్చినా అమ్మడు మళ్లీ తిరిగి కంబ్యాక్ అందుకుంటుందని ఆశిస్తున్నారు.ప్రస్తుతం కోలీవుడ్ లో సూర్య సరసన ఒక సినిమా చేస్తున్న పూజా హెగ్దే ఆ సినిమాతో అక్కడ క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తుంది. సూర్య 44 మాత్రమే కాదు దళపతి విజయ్ నెక్స్ట్ సినిమాలో కూడా అమ్మడు లక్కీ ఛాన్స్ పట్టేసింది. మొత్తానికి తెలుగు పరిశ్రమ దూరం పెట్టినా సరే కోలీవుడ్ నుంచి పూజాకి వరుస అవకాశాలు వస్తున్నాయి.విజయ్ తో బీస్ట్ తర్వాత మళ్లీ జత కడుతున్న పూజా హెగ్దే సూర్య, విజయ్ సినిమాల మీద చాలా హోప్స్ పెట్టుకుంది. మొన్నటిదాకా టాలీవుడ్ లో టాప్ లేపిన అమ్మడు కోలీవుడ్ లో కూడా తన మేనియా కొనసాగిస్తుందేమో చూడాలి. ఐతే చేస్తున్న సినిమాల ఫలితాల మీదే ఆమె నెక్స్ట్ ఆఫర్లు డిపెండ్ అయ్యి ఉంటాయని చెప్పొచ్చు.

# సోనాల్ తన దీపావళి గ్లోను చూపిస్తుంది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com